జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :236 | పేజీలు 8 | వెల : 5 | మంగళవారం 13 మే 2025



జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక




వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

ప్రకటనదారులకు విజ్ఞప్తి...


# ఖబర్దార్ పాక్... చీల్చి చెండాడుతాం

ఉగ్రవాదులకు అండగా నిలిస్తే...ఇలాగే సమాధానం ఇస్తాం

త్రివిధ దళాలు ఎప్పుడూ దాడులకు సిద్ధమే

మన సైనికి శక్తిని చాటిన దళాలకు సెల్యూట్

జాతిని ఉద్దేశించి ప్రధాని మోడీ ఉద్వేగ పూరిత ప్రసంగం

ఉగ్రవాదులను ఉసిగొల్పితే చావుదెబ్బ కొడతాం ఉగ్రవాదుల మాటున అణు బెదిరింపులను సహించం మితో చర్చలంటూ సాగితే..ఉగ్రవాదం..పివోకే పైనే ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించం నీళ్లూ..రక్తం కలసి ఒకేచోట పారలేవు ఉగ్రవాదంతో వాణిజ్యం కలసి సాగలేదు ఆపరేషన్ సిందూర్ విజయవంతం పాక్‌లో ఉగ్రవాదులను చావుదెబ్బకొట్టాం ఉగ్రతండాలను తుదముట్టించాం



2లో..



2లో..

## ఉద్రిక్తతలు తగ్గడంతో సానుకూల ధోరణి

భారీ లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు



2లో..

## రామాలయ భూముల్లో మదర్సా నిర్మాణం

జిన్నారంలో అక్రమ అరెస్టులపై పూర్తిస్థాయి విచారణ

బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు

## నర్సుల సేవలు అనన్య సామాన్యం

రోగుల పాలిట వారు మాతృమూర్తులు

పలువురు నర్సులను సత్కరించిన పవన్ కళ్యాణ్



2లో..

“విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరచిపోరు. మీరు పడే శ్రమ, కష్టం నాకు తెలుసు. కొవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వర్తించిన విధానం మరువలేం. ఇటీవల సింగపూర్‌లో నా కుమారుడు మార్క్ శంకర్ ప్రమాదానికి గురై ఆసుపత్రిలో ఉన్న సమయంలో అక్కడ నర్సులు చేసిన సేవలు చూసినప్పుడు మరోసారి మీ కష్టం గుర్తుకువచ్చింది. మిమ్మల్ని కలసి మీరు అందించే సేవలు మరచిపోలేనివి అని చెప్పి కృతజ్ఞతలు చెప్పాలనుకున్నాను.

## సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, మరమ్మతులకు ప్రాధాన్యం

### 344కోట్లతో తోణం టెండర్ల పిలుపు: మంత్రి నిమ్మల

అమరావతి: సాగునీటి ప్రాజెక్ట్‌ల నిర్వహణ, మరమ్మతు పనులను చేపట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. 2025 ఖరీఫ్ ప్రారంభానికి ముందు నీటిపారుదల వ్యవస్థలను సాధారణ స్థితికి తీసుకురావాలని ఆదేశించారు. గేట్లు, షట్టర్లు, వంటి మెకానికల్ పనులను తప్పనిసరిగా అసిస్టెంట్ ఇంజనీర్ పరిశీలించి, సక్రమంగా పనిచేసే స్థితిలో ఉన్నాయనే ధ్రువీకరణ పత్రాన్ని, చీఫ్ ఇంజనీర్‌కు ఇవ్వాలని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఇరిగేషన్ పనులు, నిర్వహణ, మరమ్మత్తుల కోసం రూ. 344 కోట్లు- ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారని మంత్రి నిమ్మల తెలిపారు. అవసరమైన చోట్ల 7 రోజుల వ్యవధితో షార్ట్ టెండర్లను పిలవడానికి ప్రభుత్వం అనుమతిచ్చిందని అన్నారు. సోమవారం ఓ అండ్ ఎం పనులపై ఇరిగేషన్ అధికారులతో, మంత్రి నిమ్మల రామానాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్, కడా కమిషనర్ రాంసుందర్ రెడ్డి, ఈఎన్సీ వెంకటేశ్వరావు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సీఈలు, ఎస్ఈలు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడారు.

సాగు నీటి సంఘాలు ఆధ్వర్యంలో, వారి పరిధిలోని పనులను, మే నెలాఖరుకు పూర్తిచేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. పనులను సకాలంలో పూర్తిచేయడానికి చీఫ్ ఇంజనీర్లు, సూపరిం-టె-ండెంట్ ఇంజనీర్లు నిరంతరంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అన్ని పనులూ, సీజన్ మొదలయ్యే నాటికి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.



## విరాట్ కోహ్లీ.. లక్షల మందికి స్ఫూర్తి: రిటైర్మెంట్‌పై తెలుగు రాష్ట్రాల సీఎంల స్పందన



**హైదరాబాద్:** టెస్టు క్రికెట్‌కు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వీడ్కోలు పలకడంపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డి స్పందించారు. ఆయన నాయకత్వ లక్షణాలు లక్షల మందికి స్ఫూర్తినిచ్చాయని కొనియాడారు. మిగతా ఫార్మాట్లలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

అద్భుత అధ్యాయం ముగిసింది: చంద్రబాబుటెస్టు క్రికెట్ నుంచి విరాట్ కోహ్లీ రిటైర్మెంట్‌తో భారత క్రీడా చరిత్రలో ఓ అద్భుత అధ్యాయం ముగిసిందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. క్రికెట్‌లో అతడి అభిరుచి, క్రమశిక్షణ చాలా మందిలో స్ఫూర్తిని నింపాయన్నారు. విరాట్ కోహ్లీ దేశానికే గర్వకారణమని, అతడి తదుపరి ప్రయాణం.. విజయపథంలో సాగాలని ఆకాంక్షించారు. విరాట్ పేరు చరిత్రలో నిలిచిపోతుంది: రేవంత్ రెడ్డిభారత క్రికెట్ చరిత్రలో ‘విరాట్ కోహ్లీ’ ఒక గొప్ప పేరుగా నిలిచిపోతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అద్భుతమైన క్రీడా వారసత్వాన్ని కొనసాగించాడని ప్రశంసించారు. అనేక రికార్డులు సృష్టించి, అత్యంత క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన ఆటగాడిగా గుర్తింపు తెచ్చుకున్నాడని, ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచాడని కొనియాడారు. టెస్టు క్రికెట్ నుంచి వైదొలగుతున్నందున.. మిగతా ఫార్మాట్లలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## తిరుమలలో వైభవంగా వైశాఖ పౌర్ణమి గరుడసేవ



తిరుమల: తిరుమలలో సోమవారం వైశాఖ పౌర్ణమి గరుడ సేవ అత్యంత వైభవంగా జరిగింది. రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు సాగిన ఈ వేడుకలో స్వామివారు తనకు ఇష్టవాహనమైన గరుత్మంతుడిపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు విశేషంగా వచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. తిరుమాడ వీధులు గోవిందనామస్మరణతో మార్మోగాయి. ధర్మ ప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులతో నాలుగు మాడ వీధుల్లో భజనలు, కోలాటాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, తితిదే బోర్డు సభ్యులు శ్రీమతి పనబాక లక్ష్మి, డిప్యూటీ ఈవో శ్రీలోకనాథం పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఉదయం
ఎడిటర్ : సి. శేఖర్ యం

## రామాలయ భూముల్లో మదర్సా నిర్మాణం

సంగారెడ్డి: కిషన్‌గంజ్ పేరుతో జిన్నారం మదర్సాలో ఉంటున్నది ఎవరని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. జిన్నారంలోని కోదండ రామాలయం భూముల్లో అక్రమంగా మదర్సా నిర్మించారని ఆరోపించారు. జిన్నారంలో అక్రమ అరెస్టులపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన బీజేపీ నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిన్నారం మదర్సాపై సంగారెడ్డి జిల్లా ఎస్పీ సరైన సమాధానం ఇవ్వకపోతే డీవోపీటీకి ఫిర్యాదు చేస్తానని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. రేవంత్ ప్రభుత్వం దేశ ద్రోహులకు మద్దతు ఇస్తుందా అని ప్రశ్నించారు. ఒక ఎంపీగా అడిగిన ప్రశ్నలకు జిల్లా కలెక్టర్, ఎస్పీ సరైన సమాధానం ఇవ్వలేదని మండిపడ్డారు. జిన్నారం మత ఘర్షణలో అరెస్ట్ అయిన బీజేపీ కార్యకర్తలను సోమవారం సంగారెడ్డి సెంట్రల్ జైల్లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు కలిశారు. ఈ సందర్భంగా రఘునందన్ మీడియాతో మాట్లాడారు. జిన్నారంలో అరెస్ట్ చేసిన వారి పట్ల రేవంత్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. జిన్నారం వ్యవహారంపై జిల్లా ఎస్పీ, కలెక్టర్ ఎందుకు స్పందించడం లేదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. జిన్నారంలో ఏం జరుగుతుందో వెంటనే విచారణ జరిపించాలని ఉన్నతాధికారులను నాలుగుసార్లు ఎంపీగా తాను అడిగినా సరైన సమాధానం ఎందుకు ఇవ్వలేదని రఘునందన్ రావు ప్రశ్నించారు. దేశద్రోహులను వెంటనే దేశం నుంచి పంపించాలని కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసిన ఇప్పటికి అధికార యంత్రాంగం ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. హిందువులను జైల్లో పెట్టి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిన్నారం, పటాన్‌చెరు మదర్సాల్లో చదువు చెప్పడానికి ఎక్కడి నుంచి తీసుకువచ్చారని ప్రశ్నించారు. జిన్నారం వ్యవహారంపై పూర్తిస్థాయి వివరణ ఇవ్వకపోతే హిందువులు విడుదలైన తర్వాత పోలీస్ స్టేషన్ నందు ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. ఏ కేసుల్లో వారిని అరెస్ట్ చేశారని నిలదీశారు. ఆ మదర్సా ఉనికి గురించి రేవంత్ ప్రభుత్వం వెంటనే స్పందించాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు కోరారు.

## ఉద్రిక్తతలు తగ్గడంతో సానుకూల ధోరణి

ముంబై: భారత స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాలతో దూసుకెళ్లింది. ఈ క్రమంలో సెన్సెక్స్ ఒక్క రోజులోనే 2975 పాయింట్లు- జంప్ చేసి 82,429.54 వద్ద ముగిసింది. ఇదే సమయంలో నిఫ్టీ 50 కూడా 872.9 పాయింట్లు పెరిగి 24,830.75 వద్ద స్థిరపడింది. ఈ భారీ లాభాలు దేశీయ, విదేశీ ఇన్వెస్టర్లలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఈ నేపథ్యంలో మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో మదుపర్లకు దాదాపు 16 లక్షల కోట్ల రూపాయల లాభాలు వచ్చాయి. ఈ అసాధారణ ర్యాలీకి ప్రధాన కారణం భారత్-పాకిస్తాన్ మధ్య సీజ్‌ఫైర్ ఒప్పందం కుదరడమేనని అవిస్తున్నారు. వారాంతంలో కుదిరిన ఈ ఒప్పందం తర్వాత, భౌగోళిక రాజకీయ ఒత్తిడి తగ్గడంతో ఇన్వెస్టర్లలో ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది. ఈ సానుకూల వాతావరణం మార్కెట్‌లో బుల్లిష్ సెంటిమెంట్‌ను పెంచేలా చేసింది. అదనంగా, అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఒత్తిడి తగ్గడం, భారత్-అమెరికా మధ్య సంభావ్య వాణిజ్య ఒప్పందాల గురించిన ఊహాగానాలు మార్కెట్‌ను మరింత ఉత్తేజపరిచాయి. ఈ రోజు లాభాల్లో ప్రధానంగా బ్యాంకింగ్, ఐటీ, ఎనర్జీ, ఆటోమొబైల్ సెక్టర్లు ప్రముఖంగా రాణించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ 6.2శాతం పెరిగి సెన్సెక్స్ ర్యాలీకి సపోర్ట్ చేసింది. దీంతోపాటు- ఐఉఎఈ బ్యాంక్, ఒఈఒఈఒ బ్యాంక్, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్ వంటి హెవీవెయిట్ స్టాక్స్ 4 నుంచి 5 శాతం లాభాలను నమోదు చేశాయి. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ 3.8??? పెరిగి 55,200 స్థాయిని తాకింది, ఇది బ్యాంకింగ్ సెక్టార్‌లో బలమైన రికవరీని సూచిస్తుందని చెప్పవచ్చు. ఇదే సమయంలో పీఎస్‌యూ బ్యాంకులు కూడా రాణించాయి. బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్ వంటి స్టాక్స్ 5-7శాతం లాభాలతో మెరిశాయి. టూరిజం, హాస్పిటాలిటీ- స్టాక్స్ సీజ్‌ఫైర్ వార్తలతో 4-6 శాతంపెరిగాయి. ఈ ఒప్పందం ఉత్తర భారతదేశంలో పర్యాటక రంగాన్ని పునరుద్ధరిస్తుందని ఆశాభావం వ్యక్తమైంది. ఈ విషయం తెలిసిన విదేశీ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు ఈ రోజు 3,500 కోట్ల రూపాయల నికర కొనుగోళ్లను నమోదు చేశారు. ఇదే సమయంలో డొమెస్టిక్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు (ఉఒఒలు) కూడా 2,800 కోట్ల రూపాయల విలువైన షేర్లను కొన్నారు. ఇది మార్కెట్‌లో బలమైన డిమాండ్‌ను సూచిస్తుంది. కొన్ని కంపెనీలు తమ త్రైమాసిక ఫలితాలతో మార్కెట్‌ను ఆకర్షించాయి. బజాజ్ ఎలక్ట్రికల్స్ తమ నికర లాభం 59.05 కోట్ల రూపాయలకు చేరింది ఈ క్రమంలో రాబోయే త్రైమాసిక ఫలితాలు, ఇఒ వడ్డీ రేట్ల నిర్ణయాలు మార్కెట్ దిశను నిర్ణయించే కీలక అంశాలుగా మారనున్నాయి.

## హైడ్రా దూకుడుతో పేదలు ఆగం

**హైదరాబాద్:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రంగా మండిపడ్డారు. హైడ్రాతో ముఖ్యమంత్రి దారుణంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. 1965లో అల్వాల్ లో 50 ఏళ్ల క్రితం ఏర్పడ్డ ఓ కాలనీ ఉంది.. ఈ కాలనీకి ఇంటింటికీ నోటీసులు ఇవ్వడమే కాకుండా.. చివరికి
గుడులకు కూడా నోటీసులు ఇచ్చారని పేర్కొన్నారు. ఒక తరం త్యాగం చేస్తే.. రెండో తరం ఇల్లు కట్టుకుంది.. మూడో తరం చదువుకుంటోంది అని గుర్తు చేశారు. బాలాజీ నగర్, అరుందతి నగర్ లో ఇలా ఉంది పరిస్థితి.. ఇక, ప్రజల జీవనంలో మంచి మార్పు వస్తదని ముఖ్యమంత్రిని చేస్తే.. నేను ఎవరు చెప్పినా వినను.. నాకు నేను నిర్ణయం తీసుకుంటానంటున్నాడు.. హైడ్రా పేరుతో పక్కా ఇల్లు కూలగొట్టుడే.. అడ్డమొచ్చిన వాళ్లను బుల్డోజర్లతో తొక్కవలసిందే అన్నట్లుగా రేవంత్ రెడ్డి స్టేట్ మెంట్ ఇస్తున్నాడని ఎంపీ ఈటల అన్నారు. ఇంటెలిజన్స్ వ్యవస్థ అయినా ఇక్కడి ప్రజల పరిస్థితి చెప్తుంటరు కదా.. అయినా సీఎం రేవంత్ ఎందుకు వినడం లేదని బీజేపీ ఎంపీ ఈటల ప్రశ్నించారు. ఎవరు చెప్పినా వినని వారిని నాయకుడు అనరు.. సైకో అంటారని విమర్శించారు. ఇక, ప్రజలు కంటి మీద కునుకు లేకుండా బాధపడుతూ.. ఆత్మహత్య చేసుకుంటుంటే.. నవ్వే వాళ్లను సైకో అంటారు.. కోర్టుల్లో అడ్వకేట్లు- వాదిస్తరు.. అంతిమ న్యాయనిర్ణేత జడ్జిది ఉంటది.. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ కర్తవ్యం ఆ పార్టీకి ఉంటది.. ఆయా పార్టీల ఎజెండా ఆయా పార్టీలకు ఉంటది.. కానీ, అంతిమంగా న్యాయ నిర్ణేతలు ప్రజలే ఉంటారు అని ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు.

## గవర్నర్ జిష్టుదేవ్ వర్మతో సిఎం రేవంత్ భేటీ

హైదరాబాద్: గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. సోమవారం రాజ్ భవన్ లో గవర్నర్ ను కలిసిన ఆయన రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల గురించి వివరించారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అయినట్లు- తెలుస్తోంది.దీంతో పాటు- ఆర్టీఐ ఫైళ్ల క్లియరెన్స్ పై గవర్నర్ తో చర్చించిన సీఎం.. మిస్ వరల్డ్ 2025 వేడుకలకు ఆహ్వానించినట్లు- సమాచారం. దేశ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల మధ్య హైదరాబాద్ లో మిస్ వరల్డ్ వేడుకలు జరుగుతున్న క్రమంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భేటీలో సీఎం రేవంత్ తో పాటు మంత్రి శ్రీధర్ బాబు కూడా పాల్గొన్నారు. ఇదిలా ఉండగా .. శనివారం సాయంత్రం గచ్చిబౌలీ స్టేడియంలో మిస్ వరల్డ్ 2025 72వ ఎడిషన్ అందాల పోటీల కోలాహలం మొదలయ్యింది. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రం ఆథిత్యం వహిస్తుండగా.. మే 10 నుంచి 31 వరకు హైదరాబాద్ వేదికగా జరగనున్న ఈ వేడుకను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ పోటీల్లో 120 పైగా దేశాల అందగత్తెలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం

ఎ.కె.భార్తీ మాట్లాడుతూ.. మన సైన్యానికి, ప్రజలకు పెద్దగా నష్టం జరగకుండా చూశామని ఆయన పేర్కొన్నారు. దాయాది దేశంలో జరిగిన నష్టానికి పాకిస్థాన్ ఆర్మీదే బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. అత్యాధునిక క్షిపణి రక్షణ వ్యవస్థతో పాక్ క్షిపణులు, డ్రోన్లను తిప్పికొట్టామని చెప్పారు. చైనా తయారు చేసిన పీఎల్ 15 క్షిపణిని నేలకూల్చామన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో స్వదేశీ తయారీ ఆకాశ్‌ను సమర్థంగా వినియోగించామని ఎ.కె.భార్తీ వెల్లడించారు. మన కౌంటర్ సిస్టం టర్కీ డ్రోన్లనే కాదు.. దేనినైనా పడగొట్టగలమన్నారు. దేశీయ పరిజ్ఞానం గొప్పగా ఉందని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత సైన్యం పాకిస్థాన్‌లోని కిరానా హిల్స్‌ను లక్ష్యంగా చేసుకోలేదని ఎయిర్ చీఫ్ మార్షల్ ఏకే భారతి వెల్లడించారు. పాకిస్థాన్‌లోని అణుస్థావరాన్ని భారత్ లక్ష్యంగా చేసుకున్నట్లు జరుగుతోన్న ప్రచారాన్ని తోసిపుచ్చారు. ఆపరేషన్ సిందూర్‌పై త్రివిధ దళాల అధికారులు నిర్వహించిన సమావేశంలో ఈ అసత్య ప్రచారంపై స్పష్టత ఇచ్చారు. పాకిస్థాన్ తన అణ్వాయుధాలను కిరానా హిల్స్ వద్ద నిల్వ చేస్తుందని చెప్పినందుకు థ్యాంక్స్. అక్కడ ఏమైనా ఉండనీ.. మేం మాత్రం ఆ హిల్స్‌ను టార్గెట్ చేయలేదు. మేం లక్ష్యంగా చేసుకున్నామని చెప్పిన జాబితాలో అది లేదని ఎయిర్ చీఫ్ మార్షల్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ అణు స్థావరంపై దాడి గురించి అనేక వార్తలు చక్కర్లు కొట్టాయి. అణ్వాయుధాలను నిల్వచేసి ఉండొచ్చని చెప్తున్న హిల్స్.. సర్గోధా వైమానిక స్థావరానికి దగ్గర ఉన్నాయని వాటి సారాంశం. ఆ వైమానిక స్థావరాన్ని భారత్ టార్గెట్ చేసినట్లు- మన సైన్యం ధ్రువీకరించగానే ఆ ఊహాగానాలు మరింత ఊపందుకున్నాయి. పాక్‌లో ఇటీవల సంభవించిన భూకంపాలకు.. అణు నిల్వలు ఉంచిన ప్రదేశాన్ని ఢీకొట్టడానికి ముడిపెట్టిన సిద్ధాంతాలు చక్కర్లు కొట్టాయి. వీటన్నింటికి తాజాగా నిర్వహించిన మీడియా సమావేశంలో




ఏకే భారతి చెక్ పెట్టారు. పాకిస్థాన్ సేనలు ఉగ్రవాదులకు అండగా నిలిచాయని, ఈ పోరాటాన్ని తమ పోరాటంగా మలచుకున్నాయని పేర్కొన్నారు. దీంతో భారత సైన్యం దీటుగా జవాబు ఇచ్చిందని చెప్పారు. పాకిస్థాన్ సైన్యానికి ఏదైనా నష్టం వాటిల్లితే దానికి వారే బాధ్యులని స్పష్టం చేశారు. పాకిస్థాన్ దాడుల సమయంలో భారత గగనతల రక్షణ వ్యవస్థలు శత్రుదుర్భేద్యంగా నిలిచాయని, దాయాది ఆటలు సాగనివ్వలేదన్నారు. అనంతరం పాక్‌లోని నూర్‌ఖాన్, రహీమ్‌యార్‌ఖాన్ ఎయిర్‌బేస్‌లపై దాడి దృశ్యాలను ప్రదర్శించారు. జైష్, లష్కరే నేతల పేర్లతో గందరగోళం సృష్టించేందుకు పాక్ ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. తమ పోరాటం ఉగ్రవాదులతోనే కానీ.. పాకిస్థాన్‌తో కాదని ఆయన తేల్చి చెప్పారు. అయితే ఉగ్రవాదులు కొన్నాళ్లుగా తమ వ్యూహాలను మార్చుకుంటున్నారన్నారు. ఈ యుద్ధంలో ఏయే ఆయుధాలు ఉయోగించామో వెల్లడించలేమని ఆయన పేర్కొన్నారు. ఇదోక వినూత్నమైన యుద్ధమన్నారు. గతంలోలాగా ఉండదన్నారు. సాంకేతిక పరిజ్ఞానం బాగా పెరిగిపోయిందని చెప్పారు.తమ పోరాటం తీవ్రవాదుల మౌలిక సదుపాయాలపై దాడులు చేయడంపై మాత్రమేనని స్పష్టం చేశారు. ఉగ్రవాదులకు పాకిస్తాన్ ఆర్మీ మద్దతుగా నిలబడుతోందని గుర్తు చేశారు. సరిహద్దుల వద్ద భారత వాయిసేన.. తన ఆయుధ సంపత్తితో ఎదుర్కొందని వివరించారు. ఉగ్రవాదులకు అండగా నిలిచినందుకు.. భారత వాయుసేన ఆగ్రహాన్ని పాకిస్థాన్ చవి చూడాల్సి వచ్చిందన్నారు. దేశీయంగా తయారైన గగనతల రక్షణ వ్యవస్థ పాకిస్తాన్ పంపిన డ్రోన్లను కూల్చి వేసిందని చెప్పారు. శత్రు దేశానికి సంబంధించిన దాడులు అడ్డుకోవడంలో భారత వాయిసేన సమర్థవంతంగా వ్యవహరించిందని ఆయన స్పష్టం చేశారు. పాకిస్తాన్ ప్రయోగించిన దీర్ఘ శ్రేణి క్షిపణులకు సంబంధించిన కూల్చివేసిన శకలాలను తాము దేశ ప్రజలకు చూపిస్తున్నాన్నారు. లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ మాట్లాడుతూ.. అమాయక ప్రజలపై పాక్ దాడులకు తెగబడిందని మండిపడ్డారు. పహల్గామ్‌లో అమాయక పర్యాటకులను చంపారని ఆయన గుర్తు చేశారు. అయితే తాము ముందే ఎయిర్ డిఫెన్స్ సిస్టం సిద్ధం చేశామన్నారు. మన ఎయిర్ డిఫెన్స్ బలమైన గోడలా నిలిచిందని చెప్పారు. బహుళ ఆయుధ వ్యవస్థను అధిగమించే శక్తి పాక్‌కు లేదన్నారు. పహల్గామ్ పాపానికి మూల్యం చెల్లించారంటూ పాకిస్థాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైనిక స్థావరాలపై దాడి చేయడం అసాధ్యమని లెఫ్టినెంట్ గవర్నర్ రాజీవ్ వెల్లడించారు. అలాగే వైస్ అడ్మిరల్ ప్రమోద్ మాట్లాడుతూ.. నౌకాదళం పటిష్ట నిఘాతో దాడులను తిప్పికొట్టిందని చెప్పారు. గగనతల దాడులను తక్షణమే పసిగట్టి వాటిని నిలువరించామని ఆయన స్పష్టం చేశారు. ఎయిర్ క్రాఫ్ట్ కేరియర్లు, రాడర్లు సైతం వినియోగించా మని చెప్పారు. ఫ్లీట్, ఎయిర్ డిఫెన్స్‌ను సమర్థంగా వినియోగించామని పేర్కొన్నారు. డ్రోన్లు, హైస్పీడ్ మిస్సైల్స్, హెలికాప్టర్లను సైతం వినియోగించామని గుర్తు చేశారు. నౌకదళ అడ్వాన్స్ రాడార్ల ద్వారా పాక్ డ్రోన్లను గుర్తించగలిగామన్నారు. మిగ్‌లు, హెలికాప్టర్ల ద్వారా పాక్ దాడులను గుర్తించగలిమని వైస్ అడ్మిరల్ ప్రమోద్ వివరించారు.



తెలంగాణ అప్పలపై శ్వేతపత్రం

# విడుదల చేయాలి

ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల భవిష్యత్తుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీస ఆలోచన చేయకపోవడం దారుణమన్నారు. టీ-జీఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గత 16 నెలల కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి రూ 1.8 లక్షల కోట్లకుపైగా అప్పులు చేశారని, తెచ్చిన అప్పులతో ఒక్క పథకాన్ని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని, అభివృద్ధికి వెచ్చించలేదని విమర్శించారు. తులం బంగారం ఇవ్వలేదని, మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయలేదని, ఏమీ చేయలేదని తీవ్ర స్థాయిలో విమర్శించారు. గతంలో చేసిన అప్పులకు కేవలం రూ. 80 వేల కోట్లు మాత్రమే ఈ ప్రభుత్వం తిరిగి చెల్లించిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు.నేను పార్టీ బలోపేతం కోసమే పని చేస్తున్నా. 47 నియోజకవర్గాల్లో పర్యటనలో వచ్చిన అభిప్రాయాలే చెబుతున్నా. పార్టీపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోంది. పార్టీలో నాపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు.. అది సరికాదు. సమయం వస్తే అన్నీ బయటకు వస్తాయి. నన్ను రెచ్చగొడితే ఇంకా గట్టిగా స్పందిస్తాను. నాపై దుష్ప్రచారం విషయంలో పార్టీ స్పందిస్తుందని భావిస్తున్నానని కవిత తెలిపారు.

## నర్సుల సేవలు అనన్య సామాన్యం

**గుంటూరు:** వైద్యరంగంలో నర్సులు అందిస్తున్న సేవలు అనన్య సామాన్యమని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కొనియాడారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో.. రోగులకు స్వస్థత కలిగేలా వృత్తికి గౌరవాన్ని తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. నిస్వార్థంగా వారు అందించే సేవలు వెలకట్టలేనివన్నారు. నర్సుల చేతి స్పర్శ కూడా రోగిలో మానసిక స్థైర్యంతో పాటు సాంత్వన కలిగిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజక వర్గం పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న స్టాఫ్ నర్సులతో ఆయన సమావేశం అయ్యారు. ఉత్తమ సేవలు అందించిన ఎనిమిది మందిని సత్కరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నిస్వార్ధంగా నర్సులు అందించే సేవలు వెలకట్టలేనివని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. విధి నిర్వహణలో ఎంతోమంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరిచిపోరని ఆయన ప్రశంసించారు. విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరచిపోరు. మీరు పడే శ్రమ, కష్టం నాకు తెలుసు. కొవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వర్తించిన విధానం మరువలేం. ఇటీవల సింగపూర్‌లో నా కుమారుడు మార్క్ శంకర్ ప్రమాదానికి గురై ఆసుపత్రిలో ఉన్న సమయంలో అక్కడ నర్సులు చేసిన సేవలు చూసినప్పుడు మరోసారి మీ కష్టం గుర్తుకువచ్చింది. మిమ్మల్ని కలసి మీరు అందించే సేవలు మరచిపోలేనివి అని చెప్పి కృతజ్ఞతలు చెప్పాలనుకున్నాను. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కలిసే అవకాశం రావడం ఆనందాన్నిచ్చింది. నా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను
వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఇదిలావుంటే అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. నర్సుల వృత్తికి గౌరవాన్ని, ఖ్యాతిని తెచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పురస్కరించుకొని అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో నర్సుల కృషి, సేవ అమోఘమని కొనియాడారు. పేషంట్లను సొంత మనిషిలా చూసుకుంటూ.. అవసరమైన చికిత్సలో ఆసరాగా నిలుస్తున్న నర్సులు.. చిరునవ్వుతో, మానవత్వంతో సేవలందించే ప్రతి నర్సుకీ హృదయపూర్వక వందనాలు అని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ విజయం

**న్యూఢిల్లీ:** ఆపరేషన్ సిందూర్ విజయంతో దేశవ్యాప్తంగా తిరంగా యాత్ర చేపట్టాలని బిజెపి నిర్ణయించింది. 11 రోజులపాటు ఇది కొనసాగనుంది. ఈ నెల 13 నుంచి అంటే మంగళవారం నుంచే దీనిని చేపట్టబోతున్నారు. పాకిస్థాన్ ఉగ్రమూకల పీచమణిచేందుకు భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడంతో బిజెపి ఈ కీలక నిర్ణయం తీసుకుంది. దేశ వ్యాప్తంగా తిరంగా యాత్ర పేరిట 11 రోజుల పాటు గ్రామగ్రామాన యాత్ర చేపట్టనుంది. మే 13న ప్రారంభం కానున్న ఈ తిరంగా యాత్ర ఈ నెల 23వరకు కొనసాగనుంది. ప్రధాని మోదీ నాయకత్వ పటిమ, సాయుధ దళాల పరాక్రమాన్ని ప్రజలకు వివరించేలా ఈ యాత్రా ప్రచారం కొనసాగనుంది. తిరంగా యాత్ర నిర్వహణపై చర్చించేందుకు కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో పాటు పలువురు పార్టీ అగ్రనేతలు ఆదివారం సమావేశమయ్యారు. తాజాగా సోమవారం కూడా తరుణ్ చుగ్, వినోద్ తావ్డే, దుశ్యంత్ గౌతమ్‌లతో సమావేశమైన నడ్డా తుది కసరత్తు పూర్తి చేశారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాదుల స్థావరాలపై భారత సైన్యం విజయవంతంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం నేపథ్యంలో చేపట్టబోయే ఈ ప్రచారంలో సమాజంలోని పలువురు ప్రముఖులతో పాటు ప్రజలను సమీకరించనున్నట్లు భాజపా నేతలు తెలిపారు. ఈ యాత్రలో పలువురు కేంద్రమంత్రులు, భాజపా నేతలు, కార్యకర్తలు పాల్గొననున్నారు. అయితే ప్రధానంగా సైనిక బలగాల సామర్థ్యాన్ని ప్రజలకు వివరించడంతో పాటు, పాక్ దుర్నీతిని ఎండగట్టేలా యాత్ర సాగనుంది.

## భారత్,పాక్ డిజిఎంఎల స్థాయి మీటింగ్

తాజా పరిస్తితుల్లో కాల్పుల విరమణపై చర్చలు

**న్యూఢిల్లీ:** సీజ్ ఫైర్ ఒప్పందం జరిగిన రెండు రోజుల తర్వాత ఇవాళ జరిగిన భారత్-పాకిస్థాన్ డిజిఎంఎల చర్చలు ముగిశాయి. హాట్‌లైన్ ద్వారా భారత్-పాకిస్థాన్ డైరెక్టర్ జనరల్ మిలటరీ ఆపరేషన్స్ అధికారులు చర్చలు జరిపారు. సుమారు గంటపాటు- కొనసాగిన ఈ భేటీ-లో కాల్పుల విరమణ విధివిధానాలపై చర్చ జరిగినట్టు తెలుస్తోంది. పలు ప్రతిపాదనలను ఇరు దేశాలు
ఈ సమావేశంలో పెట్టినట్టు- సమాచారం. ఈ చర్చల్లో ఇరు దేశాలసౌనికాదికారులు పాల్గొన్నారు. భారత్ నుంచి లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్‌ఘాయ్, పాక్ నుంచి మేజర్ జనరల్ కాశిఫ్ అబ్దుల్లా సమావేశంలో పాల్గొన్నారు. కాగా, ఏప్రిల్ 22వతేదీన 26 మందిని పొట్టనబెట్టుకున్న పహల్గాం ఉగ్ర దాడి తర్వాత భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాకిస్థాన్‌లో ఉన్న ఉగ్రవాద సంస్థల స్థావరాలపై దాడి చేసింది. భారత సైన్యం పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రవాద శిబిరాలపై దాడులు జరిపింది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేసింది. ఈ మెరుపు దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు.

# ఖబర్దార్ పాక్...చీల్చి చెండాడుతాం

**న్యూఢిల్లీ:** ఆపరేషన్ సింధూర్‌ను తాత్కాలికంగానే పక్కన పెట్టాం..పూర్తిగా ఆపేయలేదని, ఎలాంటి టెర్ర్ అటాక్ జరిగినా ఇక దానిని యుద్ధంగానే పరిగణిస్తామని ప్రధాని మోడీ ఘాటుగా హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ భూభాగంలో టెర్రరిస్ట్ క్యాంపులను ధ్వంసం చేశామని ప్రకటించారు. అలాగే మన సత్తా ఏమిటో ప్రపంచానికి, ముఖ్యంగా పాకిస్థాన్‌కు చాటామిన అన్నారు. ఈ క్రమంలో సైనిక దళాలకు ఆన సెల్యూట్ చేశారు. పాక్‌తో చర్చలంటూ జరిగితే... టెర్రరిజం, ఆక్రమిత కాశ్మీర్‌పైనే ఉంటుందన్నారు. ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించబోమన్నారు. ఆపరేషన్ సిందూర్ తరవాత ప్రధాని మోడీ సోమవారం రాత్రి జాతిని ఉద్దేశించి ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. టెర్రరిజం, భారత్‌పై దాడులు, అమాయక ప్రజల ఉచకోతలను ప్రధానంగా ప్రస్తావించారు. పలహల్‌గామ్ ఊచకోత వ్యక్తిగతంగా తనను ఎంతగానో కలచివేసిందన్నారు. ప్రజలంతా ఒక్కటిగా ఈ ఘటనపై శాస్తి జరగాలని కోరుకున్నారని, ప్రజల ఆకాంక్షల మేరకు భారత రక్షణ దళాలు వందమంది టెర్రరిస్టులను సమూలంగా సర్వనాశనం÷- చేశాయని అన్నారు. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా మన సైన్యం వారిని దెబ్బతీసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైనికుల పరాక్రమం, సాహసాలకు సెల్యూట్ చెప్పారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ చర్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుద ముట్టిస్తామని స్పష్టం చేశారు. అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే సహించేది లేదని పాకిస్థాన్‌ను గట్టిగా హెచ్చరించారు. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయని, ఇందులో ఎలాంటి అనుమానం లేదని ప్రకటించారు. గడిచిన నాలుగు రోజులుగా భారత సైన్యం సామర్థ్యాన్ని, సంయమనాన్ని చూస్తున్నాం. నిఘా వర్గాల సామర్థం, శాస్త్రసాంకేతిక సామర్థ్యాన్ని దేశం చూసింది. మన దేశం అసమాన వీరత్వాన్ని ప్రదర్శించింది. సైన్యం సాహసం, పరాక్రమాన్ని దేశం చూసింది. భారత రక్షణ దళాలు చూసిన ధైర్య సాహసాలు దేశానికి తలమానికం. పహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరి అడిగి మరీ కుటుంబ సభ్యుల ముందు కాల్చి చంపారు. ఈ ఉగ్రదాడితో దేశమంతా నివ్వెరపోయింది. ఉగ్రవాద దాడులపై ప్రతి హృదయం జ్వలించింది. పౌరులు,
పార్టీలు అన్నీ ఏకతాటిపైకి వచ్చి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలబడ్డాయి. భారతీయ మహిళల నుదిటిపై సిందూరం తుడిచేసే వారికి ఎలాంటి బుద్ధి చెప్పాలో అదే ఆపరేషన్ సిందూర్. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా భారత్ దెబ్బతీసింది. ఉగ్రవాదుల శిబిరాలపై భారత మిసైళ్లు, డ్రోన్లు కచ్చితమైన లక్ష్యంతో దాడులు నిర్వహించాయి. బహావల్‌పూర్, మురుద్కే లాంటి తీవ్రవాద స్థావరాలపై దాడి చేసి భీతావహ పరిస్థితిని భారత్ సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సానుభూతిపరులకు ఏం చేస్తుందో భారత్ చెప్పింది. పాక్ గర్వంగా చెప్పుకొనే మిసైళ్లను ధ్వంసం చేశాం. పాకిస్థాన్ విమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితిని భారత్ తీసుకొచ్చింది. భారత్ చర్యలకు బెంబేలెత్తిపోయిన పాకిస్థాన్ కాల్పుల విరమణకు ప్రపంచం మొత్తాన్ని వేడుకుంది.



పాక్ డీజీఎంవో కాల్పుల విరమణ చర్చలకు పరిగెత్తుకుంటూ వచ్చారని అన్నారు. ఓ రకంగా చెప్పాలంటే కాళ్ల బేరానికి వచ్చారని అన్నారు.
రెండున్నర దశాబ్దాలుగా పాక్‌లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఉగ్రవాద తండాలను ఒక్క దెబ్బతో భారత్ తుడిచిపెట్టింది. భారత్‌కు వ్యతిరేకంగా పాక్ నుంచి కుట్రలు పన్నుతున్న ఉగ్రతండాలను తుదముట్టించింది. భారత్ దెబ్బకు పాక్ నిరాశానిస్పృహల్లో కూరుకుపోయింది. అచేతనావస్థకు చేరుకుంది. దాడులతో ఏటూ పాలుపోని పాక్.. భారత్‌లోని జనావాసాలు, పాఠశాలలపై దాడికి దిగింది. పాక్ నుంచి ప్రయోగించిన డ్రోన్లు, మిసైళ్లను భారత్ క్షిపణి రక్షణ వ్యవస్థ సరిహద్దులు దాటకుండానే కూల్చేసింది. పాక్ రక్షణ వ్యవస్థలను భారత క్షిపణులు ఛిన్నాభిన్నం చేశాయి. పాక్ గర్వంగా చెప్పుకనే మిసైళ్లు, రక్షణ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసింది. పాక్ వైమానిక స్థావరాలు, రాడార్ స్టేషన్లలో భారత్ మిసైళ్లు విధ్వంసం సృష్టించాయి. పాక్ యుద్ధ విమానాలు గాలిలోకి తిరగలేని స్థితిని భారత్ కల్పించంది. ఇందులో భారత స్వయం సమృద్ధికి సంబంధించిన టెక్నాలజీ కూడా ఉందన్నారు. ప్రపంచానికి తాము ఇదే చెప్పదల్చుకున్నామని అన్నారు. ఇకముందు టెర్రరిజంతో బ్లాకమెయిల్ చేస్తే ఊరుకునేది లేదన్నారు. పాక్ కూడా టెర్రిజానన్ని పక్కన పెట్టకుంటే అదే ఓనాడు ఆదేశాన్ని కబళిస్తుందని కూడా హెచ్చరించారు. ఎలాంటి దుస్సాహసానికి పాక్ తెగబడినా భారత్ దళాలు చావు దెబ్బ కొట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. సర్జికల్ ÷-టస్టైక్స్,, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్.. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని విస్పష్టంగా చెప్పాయి. ఉగ్రవాదంపై భారత్ షరతుల మేరకే చర్చలు ఉంటాయి. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయి. పాకిస్థాన్ అణు బ్లాక్‌మెయిలింగ్ ఇక సహించేది లేదు. అణుశక్తి, అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే, భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. ఉగ్రవాదం ఏ రూపంలో ఎక్కడ ఉన్నా భారత్ తుదముట్టించి తీరుతుందని ప్రధాని మోదీ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు గట్టిగా హెచ్చరికలు పంపారు. ఇకపోతే భవిష్యత్‌లో పాక్‌తో టెర్రరిజం, పివోకేలపైపై చర్చలు సాగుతాయన్నారు. అలాగే రక్తం, నీళ్లు ఒకేచోట్ ప్రవహించవన్నారు. ఉగ్రవాదం, వాణిజ్యం కలసి సాగలేవన్నారు. భారత ప్రజల రక్షణ విషయంలో రాజీలేదన్నారు. ఈరోజు బుద్ధ పూర్ణిమ అంటూ..శాంతితో పాటు శక్తి కూడా కలసి ఉంటుందన్నారు. ఈ యుగం ఉగ్రవాదానికి చోటు లేదన్నారు. అలాగే యుద్ధాలకు కూడా వర్తించదన్నారు. శాంతిని భారత్ ఎప్పుడూ కోరుకుంటుందని, అలాగని చేతులు ముడుచుకుని కూర్చోదన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో బలగాలు ఎంతో ధైర్యాన్ని ప్రదర్శించాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మన సైన్యం చూపిన తెగువకు సెల్యూట్ చేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా భారత సైన్యానికి, శాస్త్రవేత్తలకు సెల్యూట్ చేస్తున్నట్లు- ప్రధాని మోదీ ప్రకటించారు. అమాయక పౌరులను ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశం వీరత్వాన్ని చాటుకుందన్నారు. మన మహిళల సిందూరాన్ని దూరం
చేస్తే.. ఏమవుతుందో చూపించామని చెప్పారు. ఉగ్రవాదులపై దాడులకు సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని గుర్తు చేశారు. సైన్యం చేసిన దాడికి పాకిస్థాన్ సైతం నివ్వెర పోయిందన్నారు. పాకిస్థాన్ నిఘా, సాంకేతికత భారత్ ముందు తేలిపోయిందని పేర్కొన్నారు. ఉగ్రవాదులను నియంత్రించాల్సిన పాక్ మనపై ఎదురు దాడి చేసిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ మన స్కూల్స్, ఆస్పత్రులు, గురుద్వారాలను టార్గెట్ చేసిందని వివరించారు. పాకిస్థాన్ డ్రోన్లు, మిస్సైల్స్ కూల్చివేశామని ప్రధాని మోదీ తెలిపారు. పాక్ మిస్సైల్స్ భారత్‌లోకి రాలేకపోయాయన్నారు. మనం మాత్రం
పాకిస్థాన్ గుండెల్లో బాంబులు పేల్చామని చెప్పారు. పాకిస్థాన్‌లోని ఎయిర్‌బేస్‌లను సైతం ధ్వంసం చేశామన్నారు. మన దెబ్బకు పాకిస్థాన్ విలవిలలాడిపోయిందని ప్రధాని మోదీ గర్వంగా చెప్పారు.
భారత్‌ను ఎదుర్కో లేక ప్రపంచ దేశాల సాయాన్ని పాకిస్థాన్ కోరిందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేశారు.
పాకిస్థాన్ చర్యలను బట్టే మన చర్యలు ఉంటాయని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడ్డా తిప్పికొడతామన్నారు. పాక్ అణు బ్లాక్ మెయిలింగ్‌ను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని తెలిపారు. త్రివిధ దళాలు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఉగ్రవాదం అంతానికి అన్నిరకాల
వ్యూహాలతో సిద్ధంగా ఉన్నామని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. పాక్ తోక జాడిస్తే తీవ్ర పరిణామాలు
తప్పవంటూ ఆ దేశాన్నిహెచ్చరించారు. భారత్ ఎప్పుడూ శాంతినే కోరుకుంటుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# పరమాత్ముడే పాద సేవ చేసుకునే గొప్పతనం అమ్మది.

**ఉదయం న్యూస్ వనపర్తి**



తల్లిదండ్రులను గౌరవిద్దాం అమ్మను కాపాడుకుందాం%MLA% మేఘారెడ్డిసాక్షాత్తు పరమాత్ముడే పాద సేవ చేసుకునే గొప్పతనం అమ్మదని అలాంటి అమ్మను గౌరవించుకుని పూజించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వనపర్తి శాసనసభ్యులు గతూడి మేఘారెడ్డి పేర్కొన్నారుఆదివారం మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాతృమూర్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు తన ప్రాణం పణంగా పెట్టి మనకు ప్రాణం పోసి ప్రయోజకులను చేసిన అమ్మలను అనాధలుగా వదిలేయరాదని ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను గౌరవించి వారి ఆఖరి రోజుల్లో అండగా ఉండాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఉరుకుల పరుగుల జీవితంలో కన్న తల్లిదండ్రులను కనుక్కున్న బిడ్డలను నిర్లక్ష్యం చేయరాదన్నారు. పిల్లలకు చిన్ననాటి నుంచి తల్లిదండ్రుల పట్ల భక్తి శ్రద్ధలతో, వినయ విధేయతలతో ఉండేలా చూడాలన్నారు

## వైశాఖమాసం సోమవారం పౌర్ణమి బుద్ధ జయంతి

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



సందర్భంగా పడకండ్ల దగ్గర నరసరావుపేట (మిద్దెలు) బుద్ధుని విగ్రహాని ప్రతిష్ఠించిన కీర్తిశేషులు ఎలిక0టి రామయ్య గారు భార్య నారమ్మ వీరి కుమారుడు మురార్జీ, ఎలికంటి బ్రదర్స్ అందరూ కలిసి, ఉదయం పాలాభిషేకం మరియు విశేష పూల అలంకరణ చేశారు వచ్చిన వారందరికీ తీర్థ ప్రసాదము మరియు అల్పాహారం, చల్లని మజ్జిగ ఏర్పాటు చేశారుఈ కార్యక్రమాన్ని,బౌద్ధ రామ సేవా సమితి పడకండ్ల వారు నిర్వహించా రు. ఈ సంవత్సరం 10వ తరగతిలో %నూవీ% హై స్కూల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థినులకు నగదు ప్రోత్సహక బహుమతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పుల్లయ్య గారు, నాగరాజు ముని రామకృష్ణ రామకోటి శ్రీపతి, మద్దిలేటి, గోపాలు, రమేషు జగదీష్, మీడియా ప్రసాద్ గారు పాల్గొన్నారు. బుద్ధ భగవానుడికి జై

## విద్యార్థులకు స్కిప్పింగ్ పోటీలు.

**దుంబ్రిగుడ : ఉదయం న్యూస్**



మండల కేంద్రం శాఖ గ్రంథాలయంలో సమ్మర్ విజ్ఞాన శిబిరంలో భాగంగా సోమవారం విద్యార్థులకు స్కిప్పింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖ గ్రంథాలయ అధికారిని శెట్టి. సునీత మాట్లాడుతూ విద్యార్థులు ఉత్సాహంగా ఉండాలంటే క్రీడల్లో పాల్గొవాలని ఆమె చెప్పారు. విద్యార్థులు గ్రంథాలయాన్ని ఆశ్రయించి విజ్ఞానం పెంచుకోవాలని ఆమె చెప్పారు. ఈ ఆట పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం సిబ్బంది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## 36 వ వారం విజయవంతంగా కొనసాగిన ఉచిత భోజన కార్యక్రమం

**ఉదయం న్యూస్ వనపర్తి**



ఆదివారం నవాబుపేట మండల కేంద్రానికి సంత కొరకు (అంగడి) చుట్టూ ముట్టు గ్రామాల నుండి మరియు తండాల నుండి దాదాపు 70 గ్రాములు ఉండి వచ్చే ప్రజల కొరకు %JK% కుటుంబ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత భోజనం విజయవంతంగా ముగిసింది మరియు ఈరోజు ఉదయం 6 గంటలకు ఫతేపూర్ కాకర్లపాడు మైసమ్మ దేవత ఆలయం దగ్గర వానర సమూహామునకు (కోతులకు) పండ్లు ఆహారంగా పంపిణీ చేయడం జరిగింది.వి నరసింహ చారి %JK% ట్రస్ట్ చైర్మన్. మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ మండల %A.M.C% చైర్మన్

## పిడుగురాళ్ల కోర్టు న్యాయమూర్తిగా టీ. ప్రవళిక

### శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాదుల సంఘం

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, మే 12 :**



పల్నాడు జిల్లా పిడుగురాళ్ల జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తిగా టీ. ప్రవళిక బాధ్యతలు స్వీకరించారు. నరసరావుపేట కోర్టు నుంచి బదిలీ అయ్యి పిడుగురాళ్ల కోర్టుకు వచ్చారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి టి. ప్రవల్లిక ను పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్. కమదన. కుమారస్వామి, సెక్రటరీ. కోపూరి. వెంకటేశ్వర్లు, సీనియర్ సభ్యులు దార. చెన్నయ్య, మెరుగుమల్ల. శ్రీనివాసరావు, కె. వి. స్. కోటేశ్వరరావు, వై. వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## ఆంధ్రప్రదేశ్ లో రేషన్ కార్డుల దరఖాస్తుకు ఈ డాక్యుమెంట్లు తప్పనిసరి!:

**ఉదయం న్యూస్**



ఆంధ్రప్రదేశ్ లో రేషన్ కార్డుల దరఖాస్తుకు ఈ డాక్యుమెంట్లు తప్పనిసరి!ఏపీ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించింది. కొత్త రైస్ కార్డ్ దరఖాస్తుకి కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు అవసరం. సభ్యుడుని చేర్చడానికి వివాహ ధృవీకరణ పత్రం, వివాహ సమయంలో తీసిన దంపతుల ఫోటో, బర్త్ సర్టిఫికేట్, చేర్చాల్సిన వ్యక్తి ఆధార్ కార్డు, ప్రస్తుతం ఉన్న రైస్ కార్డ్ కావాలి. చిరునామా మార్పునకు సంబంధిత వ్యక్తి ఆధార్ కార్డు, ప్రస్తుతం ఉన్న రైస్ కార్డ్ అవసరం.

# ఘనంగా సన్మానం

**ఉదయం న్యూస్ వనపర్తి.**




జిల్లా ఎస్పీ:రావుల గిరిధర్ ఐపీఎస్విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.పదవ తరగతి,ఇంటర్మీడియట్ పరీక్షలలలో ఉత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పిల్లలు చిన్న వయసు నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని అందు కోసం తమ శాయశక్తుల కృషి చేయాలని సూచించారు. అందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం చాలా అవసరమని తెలిపారు. పిల్లలు సంస్కారాని పెంపొందించుకుని జీవితంలో చక్కటి స్థానంలో స్థిరపడాలని ఆయన కోరారు. అనంతరం ఇంటర్మీడియట్, పదవ తరగతిలో అత్యధిక మార్కులు పొందిన సాయి శరణ్య, శ్రీ చరణ్,భార్గవి,అమూల్యశ్రీ, లను ఎస్పీ గారు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు,మారోజు తిరుపతయ్య, యాదగిరి, గౌరవాధ్యక్షులు, బైరోజు చంద్ర శేఖర్, సూర్యనారాయణ, మాజీ కౌన్సిలర్, బ్రహ్మాచారి, డా.బి.శ్యాం సుందర్,అరవింద్,ప్రకాష్, రామ్మోహన్, శ్రీనివాసాచారి, శ్రీశైలం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలి:

**అదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఉదయం**



ప్రజల రక్షణ, భద్రతకై 24 గంటలు బాధ్యతాయుతంగా పని చేసే వ్యవస్థ పోలీస్ వ్యవస్థ.
సరైన సమయంలో న్యాయం జరిగినప్పుడు బాధితులకు లబ్ధి చేకూరుతుంది.
సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ.
దాదాపు 30 సమస్యలను జిల్లా ఎస్పీకి తెలియజేసిన ఫిర్యాదు దారులు.
సమస్యలను విన్న వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సూచనలు.
సోమవారం స్థానిక పోలీస్ ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ముఖ్య అధికారిని జిల్లా నలుమూలల నుండి ఫిర్యాదుదారులు కలిసి సమస్యలను తెలియజేశారు. దాదాపు 30 మంది ఫిర్యాదు దారులు ఫిర్యాదులను సమర్పించగా అందులో కుటుంబ కలహాలు, కుటుంబ సమస్యలు, భార్యా భర్తల సమస్యలు, పలు కేసుల సమస్యలను విన్న జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలను ఇచ్చి ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. సమాజంలో 24 గంటలు ప్రజల రక్షణ భద్రతకై పనిచేసే ఏకైక వ్యవస్థ జిల్లా పోలీసు వ్యవస్థ అని తెలియజేస్తూ ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ను సంప్రదించాలని సూచించారు. జిల్లా ప్రజలు అసాంఘిక కార్యకలాపాలను జరుగుతున్న సమాచారం ఏదైనా మెసేజ్ యువర్ ఎస్పీ కార్యక్రమంలో
భాగంగా 8712659973 అనే నెంబర్ కి సమాచారాన్ని అందించవచ్చని సమాచారం అందించిన
వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. వచ్చిన ఫిర్యాదు దారులలో పోలీసు వ్యవస్థ పరిధి దాటి ఉన్న ఆస్తి తగాదాలు, భూమి తగాదాలు పంచాయితీలు ఉన్నవాటికి చట్ట ప్రకారం ఉన్న నిబంధనలకు లోబడి నడుచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ స్థాయిలో పరిష్కరించబడే ఏ ఫిర్యాదు నైనా వెంటనే స్వీకరించి పరిష్కరించి ప్రజలకు సరైన సమయంలో న్యాయాన్ని అందించి లబ్ధి చేకూర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్ల తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతులు నిరసన...

**కొలిమిగుండ్ల, మే 12, (ఉదయం న్యూస్):**



కొలిమిగుండ్ల మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం నాడు నిరసన చేపట్టారు. రాంకో సిమెంట్ పరిశ్రమ పొల్యూషన్ వల్ల రైతుల పంట పొలాలు దెబ్బతిన్నాయని వారు ఆవేదన చెందారు. నష్టపోయిన రైతులను గుర్తించి పరిశ్రమ నుండి రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ వారు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. అనంతరం రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసిల్దార్ బాల ఈశ్వర్ రెడ్డికి రైతు సంఘం నాయకులు రైతులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.

## డిసిసి బ్యాంక్ చైర్మన్ నరసింహారెడ్డినీ సత్కరించిన ప్రముఖ కాంట్రాక్టర్ విజయ నరసింహారెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ గా నియమితులైన ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్, టిడిపి సీనియర్ నాయకులు మంచూరు సూర్యనారాయణ రెడ్డిని సోమవారం బద్వేల్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలతో సత్కరించి అభినందనలు తెలియజేసిన – ప్రముఖ కాంట్రాక్టర్ పెద్దిరెడ్డి విజయ నరసింహారెడ్డి తోపాటు పలువురు ప్రముఖులు

## ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలి:

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 49 ఫిర్యాదులు, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం లో పాల్గొన్న పూరి

**ఉదయం న్యూస్ వనపర్తి.**



వనపర్తి పట్టణంలోని శంకర్ గంజిలోగల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నందు సోమవారం రోజు కళ్యాణం నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా కమిటీ సభ్యులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి శ్రీ వాసవి సేవా సమితి వ్యవస్థాపక జాతి అధ్యక్షుడు వారిని ముఖ్యఅతిథిగా పిలిచి సన్మానించడం జరిగినది ఈ సందర్భంగా డాక్టర్ పూరి సురేష్ శెట్టి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలు నుండి కల్యాణ స్వామి ఎంతో రంగా రంగా వైభవంగా జరుపుకున్నట్లు తెలిపారు కల్యాణం అనంతరం అన్న ప్రసాద వితరణ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పురోహితులు బృహస్పతి శర్మ లీలానాథ్ శర్మ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## మాల కొండయ్య కు ఘనంగా నివాళులర్పించిన దారపనేని

**ఉదయం, కనిగిరి - ప్రతినిధి**



కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు పంచాయితీ పోతవరం గ్రామ టిడిపి నాయకులు, ఒంగోలు వెంగమాంబ ఆటో ఫైనాన్స్ అధినేత చెనికల మాలకొండయ్య (చిన్నోడు) ఆకస్మిక మృతి పట్ల కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మాలకొండయ్య మృతి తీరని లోటు అని మాలకొండయ్యకు దారపనేని ఘనంగా నివాళులు అర్పించారు. మాల కొండయ్య సతీమణి, కుమారుడు మనోహర్ కు దారపనేని మనోధైర్యం కల్పించారు. టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మోరు బోయిన గంగరాజు యాదవ్, గిడ్డయ్య యాదవ్, మోపాడు నీటి సంఘం చైర్మన్ నరసింహారావు యాదవ్, మోహన్ రావు యాదవ్, కొండయ్య యాదవ్, తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య, చిన్న మాల కొండయ్య, కొండయ్య (కరణం) నాగేశ్వరరావు, శ్రీనివాసులు, మానం మల్లికార్జునరావు, తిరివీధి కేశవులు (కర్నూలు) ఖాజా, గోళ్ళ రమణయ్య (వైజాగ్) నూతలపాటి బాలయ్య, మానం నాగమల్లేశ్వరరావు, తోడేందుల వెంకటేశ్వర్లు చెనికల నాగయ్య, సుధాకర్ రెడ్డి, తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## పవిత్ర హజ్ యాత్ర పూర్వజన్మసుకృతం.

**ఉదయం న్యూస్ వనపర్తి**



హజ్ యాత్రికుల స్వగృహాలకు వెళ్లి శుభాకాంక్షలు తెలియ జేసిన మాజీ మంత్రి వర్యులు.హజ్ యాత్ర క్షేమంగా సాగాలని కోరుకున్న మాజీ మంత్రి. వనపర్తి పట్టణం 11 వ వార్డుకు చెందిన మక్బూల్ మరియు అతని భార్య హజ్ యాత్రకు వెళ్తున్న సందర్భంగా వారి స్వగృహానికి మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెళ్లి దంపతులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. వనపర్తి పట్టణం 3 వ వార్డుకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సయ్యద్ అక్తర్ కుమారుడు సయ్యద్ అబ్రార్ య హజ్ యాత్రకు వెళ్తున్న సందర్భంగా వారి స్వగృహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు.. మాజీ మంత్రి వెంట జిల్లా పార్టీ అధ్యక్షుడు గట్టు యాదవ్, నందిమల్ల అశోక్, ఇమ్రాన్ బిన్ అలీ, జోహెబ్, అరిప్ పాషా, అలిమ్ , నసిమ్ ఖాన్, వాహి ద్ , ఖలీల్ ఖాదర్ పాషా సయ్యద్ జమీల్ , చిట్యాల రాము, నందిమల్ల సుబ్బు సునీల్ వాల్మీకి, ముద్దాసార్, తాజా మొల్ సయ్యద్ ఆరిఫ్ , అజీజ్, ఖాన్ సుగురు వెంకటేష్ నందిమల్ల సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# హుస్నాబాద్ డివిజన్ నూతన ఏసిపి గా పదవీ బాధ్యతలు చేపట్టిన యస్. సదానందం:

**హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



హుస్నాబాద్ డివిజన్ నూతన ఏసిపి గా పదవీ బాధ్యతలు చేపట్టిన యస్. సదానందం, మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ కలసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపి. అభినందించి హుస్నాబాద్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని సూచించారు మరియు గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిగా ఏర్పాటు చేయాలని సూచించారు. మరియు అసాంఘిక కార్యక్రమాల జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. పిడిఎస్ రైస్, ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. దొంగతనాలు జరగకుండా విసబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని తెలిపారు.

ఎసిపి వ్యక్తిగత వివరాలు:
1996 బ్యాచ్, ఎస్ఐ గా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పనిచేయడం జరిగింది.
సీఐగా వరంగల్ పిటిసి, ఉట్నూర్, అదిలాబాద్ జిల్లాలో పనిచేయడం జరిగింది.
ఏసీపీగా ప్రమోషన్ పొంది కరీంనగర్ ఇంటలిజెన్స్ లో రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని, సోమవారం హుస్నాబాద్ ఏసిపి గా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

# హుస్నాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న

**హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



హుస్నాబాద్ ఎల్లమ్మ ఉత్సవాలు బోనాలు ప్రారంభమయ్యాయిమళ్ళీ పౌర్ణమి వరకు జరిగే ఉత్సవాలు లక్షలాది మంది పాల్గొని అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు. హుస్నాబాద్ నాయకులు ప్రజలంతా మీకు ఆతిధ్యం ఇచ్చి ఇందులో భాగస్వామ్యం అవుతున్నారుప్రభుత్వం పక్షాన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ఈ ప్రాంత ప్రజలకు కొంగు బంగారం గా ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదం ఇస్తుందిఅమ్మవారి ఆశీర్వాదం అందరి మీద ఉండాలి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశాం. కాకతీయుల కాలం నాటి నుండి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నుండి హుస్నాబాద్ ఎల్లమ్మ కీ చరిత్ర ఉంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నాంహుస్నాబాద్ నియోజకవర్గం అంతా మంచిగా ఉండాలని కోరుకున్నఎల్లమ్మ ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని బోనాలు పట్నాలు, ఒడిబియ్యం కార్యక్రమాలు జరుపుకుంటారు. అందరూ సుభిక్షంగా ఉండాలని ఎల్లవ్వ తల్లి ఆశీర్వాదం అందరి మీద ఉండాలని వేసుకుంటున్న.

# భారతదేశం సూపర్ పవర్ గా మారకుండా ఎవరు కూడా ఆపలేరు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



భారతదేశం సూపర్ పవర్ గా మారకుండా ఎవరు కూడా ఆపలేరు ఆపరేషన్ సిందూర్ సూపర్ సక్సెస్ అయింది పాకిస్తాన్ ఒక ఉగ్ర దేశమని ఉమ్మడి కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు సోమవారం బద్వేల్ లో ఆయన మాట్లాడారు రోజుకు కేవలం ఒక రూపాయి, అది కూడా భారత సైన్యానికి. నిన్నటి క్యాబినెట్ సమావేశంలో, మోడీ ప్రభుత్వం భారత సైన్యాన్ని ఆధునీకరించడానికి మరియు యుద్ధ ప్రాంతంలో గాయపడిన లేదా అమరవీరులైన సైనికుల కోసం బ్యాంకు ఖాతాను తెరిచింది. దీనిలో ప్రతి భారతీయుడు తనకు నచ్చిన మొత్తాన్ని విరాళంగా ఇవ్వవచ్చు. ఇది రూ.1 నుండి ప్రారంభమవుతుంది అపరిమితంగా ఉంటుంది. ఈ డబ్బును సైన్యం మరియు పారామిలిటరీ దళాలకు ఆయుధాలు కొనుగోలు చేయడానికి కూడా ఉపయోగిస్తారు. న్యూఢిల్లీ, లిమన్ కీ బాత్, ఫేస్‌బుక్, ట్విట్టర్ మరియు వాట్సాప్‌లలో ప్రజలు సూచించినట్లుగా, నేటి మండుతున్న పరిస్థితిలో మోడీ ప్రభుత్వం చివరకు ఒక నిర్ణయం తీసుకుంది మరియు కెనరా బ్యాంకులో ఆర్మీ వెల్ఫేర్ ఫండ్ బాటిల్ క్యాజువాలిటీ ఫండ్ ఖాతాను తెరిచింది. ఇది సినీ నటుడు అక్షయ్ కుమార్ మాస్టర్ స్ట్రోక్. భారతదేశం సూపర్ పవర్ గా మారకుండా ఎవరూ ఆపలేరు. భారతదేశంలోని 130 కోట్ల జనాభాలో 70% మంది కూడా ఈ నిధిలో రోజుకు కేవలం ఒక రూపాయి పెట్టుబడి పెడితే, ఆ ఒక రూపాయి రోజుకు 100 కోట్లుగా మారుతుంది. 30 రోజుల్లో 3000 కోట్లు మరియు ఒక సంవత్సరంలో 36000 కోట్లు. పాకిస్తాన్ వార్షిక రక్షణ బడ్జెట్ రూ.36,000 కోట్లు కూడా కాదు. మనం రోజుకు 100, 1000 రూపాయలు పనికిరాని పనులకు ఖర్చు చేస్తాము, కానీ మనం సైన్యానికి ఒక రూపాయి ఇస్తే, భారతదేశం ఖచ్చితంగా సూపర్ పవర్ అవుతుంది. మీ డబ్బు నేరుగా రక్షణ మంత్రిత్వ శాఖ యొక్క ఆర్మీ సహాయం మరియు యుద్ధ ప్రమాద నిధిలో జమ చేయబడుతుంది. ఇది సైనిక పరికరాలు మరియు సైనిక సిబ్బందికి ఉపయోగపడుతుందిలికాబట్టి మోడీజీ ఈ ప్రచారంలో చేరండి సైన్యానికి నేరుగా సహాయం చేయండి. పాకిస్తాన్ గురించి చెడు మాటలు అరిచి, రోడ్లను దిగ్బంధించి, ప్రకటనలు చేయడం ద్వారా ఏమీ సాధించలేము. మోడీ మరియు దేశ ప్రజల ఆలోచనలను అమలు చేయండి మరియు మీ దేశ సైన్యాన్ని బలోపేతం చేయండి. కాబట్టి పాకిస్తాన్ మరియు చైనా వంటి దేశాలు ఏ దేశం సహాయం లేకుండానే తమ స్థితిని చూపించగలవు. జైహింద్ జై భారత్ అంటూ సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు

# పెద్ద మనసు చాటుకున్న పూర్వ విద్యార్థి..

## చదువుకున్న పాఠశాలకు కూలింగ్ వాటర్ ట్యాంక్ విరాళం..



**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారిశాల వీధిలో ఉన్న శ్రీ భారతి విద్యా మందిరం పాఠశాలకు పూర్వ విద్యార్థి వంగల సుదర్శన్ రెడ్డి సోమవారం రూ .25 వేల విలువ చేసే కూలింగ్ వాటర్ ట్యాంక్ ను పాఠశాలకు విరాళంగా అందజేశారు. 2005 బ్యాచ్ కు చెందిన సుదర్శన్ రెడ్డి తన ఉన్నతికి కారణమైన తాను చదువుకున్న పాఠశాలను మరిచిపోకుండా ఆసరాగా నిలిచారు. ఈ సందర్భంగా

పూర్వ విద్యార్థి పాఠశాలకు అందజేసిన కూలింగ్ వాటర్ ట్యాంక్ ను కమిటీ బృందం సమక్షంలో సోమవారం ప్రారంభించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె .సావిత్రమ్మ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకు అండగా నిలిచిన పూర్వ విద్యార్థి సుదర్శన్ రెడ్డిని కమిటీ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భారతి విద్యా మందిరం పాఠశాల అధ్యక్షులు రవికాంత్ చౌదరి, కార్యదర్శి గుండా శివకుమార్, కమిటీ సభ్యులు గంగాధర్, విప్రనారాయణ ఆచారి, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వీర జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని నియోజకవర్గ సమన్వయకర్తలతో పరామర్శించిన డిసిసి అధ్యక్షురాలు విజయ జ్యోతి

**50 వేల రూపాయలు సాయం చేసిన విజయ జ్యోతి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



వైఎస్సార్ కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలతో కలిసి శ్రీ సత్య సాయి జిల్లా, గోరంట్ల మండలంలోని కల్లి తాండా గ్రామానికి వెళ్లి దేశ రక్షణలో ప్రాణాలు అర్పించిన వీర జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మురళి నాయక్ తండ్రి శ్రీ రాం నాయక్, తల్లి జ్యోతి భాయిని ఓదార్చి, ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. తరువాత, కాంగ్రెస్ నాయకులు మురళి నాయక్ సమాధిని సందర్శించి, పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం విజయ జ్యోతి మురళి నాయక్ కుటుంబానికి తన ఒక నెల పెన్షన్ మొత్తం 50,000/- నగదు సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ విజయ జ్యోతి , దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర సైనికులు ఎప్పటికీ మరచిపోలేనివారని, మురళి నాయక్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పులివెందుల, ప్రొద్దుటూరు, కమలాపురం అసెంబ్లీ సమన్వయకర్తలు ధృవకుమార్ రెడ్డి, ఇర్ఫాన్ భాష ,అశోక్ కుమార్ రెడ్డి, పిసిసి డెలిగేట్ డాక్టర్ అన్వర్, డిసిసి ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, డిసిసి ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పీర్, మైనార్టీ నగర అధ్యక్షులు ముబారక్ భాషా, హరి ప్రసాద్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పూర్వపు (1999-2000) విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనా కార్యక్రమం

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



చాగలమరి పట్టణంలోని ఆర్. సి. యం ఉన్నత పాఠశాల నందు ఆదివారం నాడు 1999-2000 బ్యాచ్ పదవ తరగతి పూర్తి అయి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పాఠశాల నందు విద్యార్థులకు విద్యను బోధించినటువంటి బొద్దు భాస్కర్ రెడ్డి, సుందరయ్య, మౌలాలి, అంతోనమ్మ, చంద్రశేఖర్, రాజకుమార్, జోజి రెడ్డి, మరియు చంద్రశేఖర్ రెడ్డి గురువులందరినీ కూడా ఈ కార్యక్రమానికి ఆహ్వానించి అందరికీ మెమెండో ఇచ్చి, పూలమాలవేసి శాలువాతో సత్కరించడం జరిగింది. ప్రతి ఒక్కరు కూడా ఒక్కొక్కరు పరిచయంగా తాను ఏ ప్రాంతం వారు ప్రస్తుతం ఏం చేస్తున్నారు అనే విషయాలు ఒకరికొకరు తెలియపరచుకొని జీవితంలో అన్నిటికంటే స్నేహమే చాలా గొప్పదని విలువైనదని ఆ బ్యాచ్ లో చర్చిలకు ఫాదర్లుగా ఎంపికైన సుబ్బన్న (బాలరాజు ), మార్టిన్ వారి యొక్క ఉపన్యాసాలతో అందరికీ తెలియజేయడం జరిగింది. మరికొందరు ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థలలో ఉద్యోగాలు, మరి కొందరు వ్యాపారాలు నిర్వహిస్తూ జీవితంలో స్థిరపడ్డామని అందరూ కూడా ఆనందం వ్యక్తం చేయడం జరిగింది. మనోహర్ మిమిక్రీ తో అందరినీ ఆకట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన వారందరికీ కూడా మధ్యాహ్నం వెజ్ అండ్ నాన్ వెజ్ భోజనాలు ఏర్పాటు చేసి కూల్ డ్రింకులను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమ%శీ% అనేది నిర్వహించడానికి ఆలోచించి అందరు కూడా కలిసేటట్టుగా కృషి చేసిన వారందరినీ కూడా తోటి మిత్రులందరికీ కూడా శాలువాతో సన్మానించడం జరిగింది.

చివరగా అందరూ కూడా కేక్ కట్ చేసి పంచుకోవడం జరిగింది. తర్వాత ఇంకో ఐదు సంవత్సరాల కు అనగా 2030 లో మళ్లీ ఒకసారి ఇదే బ్యాచ్ కు చెందినటువంటి తాము అందరూ కూడా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి హాజరై, ఇంకా గొప్పగా నిర్వహిస్తామని వారు తెలియజేయడం జరిగింది.

# పాఠశాలల పునర్వ్యవస్థీకరణ సమస్యలు పరిష్కరించాలి.

**రాయచోటి, మే 12: (ఉదయం ప్రతినిధి)**



పాఠశాలల పున: వ్యవస్థీకరణ, బదిలీలు, ప్రమోషన్లకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం అన్నమయ్య జిల్లా డిఇఓ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్ మాట్లాడుతూగుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాలతో ప్రతీవారం విద్యాశాఖ అధికారులు సమావేశమై చర్చిస్తున్నప్పటికీ ఉపా ధ్యాయుల్లో ఆందోళన కలిగిస్తున్న ప్రధాన సమస్యలపై విద్యాశాఖాధికారులు స్పందించకుండా, ఏకపక్షంగా చేపడుతున్న చర్యల వల్ల విద్యారంగం నష్టపోతుందని తెలిపారు. గత ప్రభుత్వం 3,4,5 తరగతుల విలీనం, జిఓ 117 పేరుతో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియలు చేపట్టిందని, ఉపాధ్యాయుల సంఖ్య తగ్గించి పనిభారం పెంచిందని,ఫలితంగా 10 లక్షలమంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుండి తరలి పోయారని జిఓ 117 రద్దు చేస్తామని ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని చెప్పిన ప్రభుత్వం, దానికి విరుద్ధంగా గత ప్రభుత్వ బాటలోనే ప్రయాణించడం విచారకరమన్నారు. ప్రతి పంచాయతీ కి ఒక మోడల్ ప్రైమరీ పాఠశాల ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మోడల్ ప్రైమరీ పాఠశాల లో ఉపాధ్యాయులను కేటాయించిన విధంగా బేసిక్ ప్రైమరీ పాఠశాల లో కూడా తరగతి కి ఒక ఉపాధ్యాయుడిని నియమిఃచాలని, శాటిలైట్ ఫౌండేషన్ పాఠశాల ను లేకుండా చూడాలని డిమాండ్ చేయడం జరిగింది.

జిల్లా ప్రధాన కార్యదర్శి జాబీర్ మాట్లాడుతూ క్రొత్తగా 779 హైస్కూల్లు అప్గ్రేడ్ చేయడం, 9652 మోడల్ ప్రైమరీ స్కూల్లు ఏర్పాటు చేయడం హర్షణీయమే అయినా హైస్కూల్సులో 54మంది విద్యార్థులు ఉంటేనే 2వ సెక్షన్ కేటాయిస్తామనే వైఖరి తీసుకోవడం వల్ల ఉన్నత పాఠశాలల్లో వేలాది పోస్టులు ముఖ్యంగా గణితం, ఇంగ్లీషు సర్ ప్లస్ అవుతున్నాయన్నారు. ఈ వైఖరి విద్యారంగానికి తీవ్ర నష్టం చేకూరుస్తుందని,ఉన్నత పాఠశాలల్లో 45 మంది విద్యార్థులు ఉంటే 2వ సెక్షన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శిస్తున్న ప్రభుత్వ మొండి వైఖరికి మార్చుకోవాలని ,అలాగే ప్రాథమిక పాఠశాల లనుంచి ఉన్నత పాఠశాలలవరకు సమాంతర మీడియా ను అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.

పాఠశాలల పునఃవ్యవస్థీకరణకు సంబంధించి:అన్ని ప్రాథమిక పాఠశాలల్లో 1:20 నిష్పత్తి ప్రకారం ఉపాధ్యాయులను నియమించాలి. ఉర్దూ, మైనర్ మీడియం బోధించే ఉపాధ్యాయులను తెలుగు మీడియం ఎస్.జి.టి./ఎస్. ఏలతో కలిపి లెక్కించి పోస్టులు కేటాయించడం సరికాదు. ఆ పోస్టులు అదనంగా ఇవ్వాలి. అన్ని ప్రాథమికోన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు కేటాయించాలి. హైస్కూల్స్లో విద్యార్థుల సంఖ్య 300 దాటిన చోట రెండవ పి.డి. పోస్టు కేటాయించాలి.

బదిలీలకు సంబంధించిన సమస్యలు:స్కూల్ అసిస్టెంట్ (స్పెషల్ ఎడ్యుకేషన్) టీచర్లకు బదిలీల్లో కొత్తగా మంజూరు చేసిన పోస్టులు ఖాళీలుగా చూపాలి. ప్లస్ టూ హైస్కూల్స్ లో ఖాళీగా యున్న పి.జి.టి. పోస్టులు అర్హులైన స్కూల్ అసిస్టెంట్ లతో ముందుగా భర్తీ చేసిన తర్వాతనే స్కూల్ అసిస్టెంట్ బదిలీలు చేపట్టాలి2021 తర్వాత వరుసగా రెండు సార్లు రేషనలైజేషన్కు గురి అయిన ఉపాధ్యాయులకు అదనపు పాయింట్లు ఇవ్వాలిప్రిఫరెన్షియల్ కేటగిరీ ఉపాధ్యాయులను 50% భర్తీ చేయాలనే నిబంధన కేటగిరీ 1,2 పాఠశాలలకు మాత్రమే వర్తింపజేయాలి610లో వచ్చిన ఉపాధ్యాయుల సీనియారిటీకి రక్షణ కల్పించాలి. మున్సిపల్ పాఠశాలల్లో అప్గ్రేడేషన్ ప్రక్రియ సత్వరమే చేపట్టి ప్రమోషన్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం గౌరవ జిల్లా కలెక్టర్ మరియు డిఇఓ కార్యాలయ పర్యవేక్షకులు రవి కుమార్ గారికి మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షుడు యస్ శివారెడ్డి, జిల్లా కోశాధికారి బి. చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శులు శ్రీధర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఆదినారాయణ, దావుద్దీన్, రమణ మూర్తి, వెంకట సుబ్బయ్య, పురం వెంకటరమణ, రాష్ట్ర కౌన్సిలర్ డి. చెంగల రాజు, ప్రచురణ విభాగం కన్వీనర్ విజయ్ కుమార్, సిపియస్ కన్వీనర్ అంజాద్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయ సబ్ కమిటీ కన్వీనర్ సాదిఖ్ ఖాన్ వివిధ మండలాల యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, నా యకులు, కార్యకర్తలు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్న యుటిఎఫ్ ఉపాధ్యాయులు



# డాలర్స్ దివాకర్ రెడ్డి అభిమానుల సంబరాలు

**ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా**

పార్టీ కోసం కష్టపడే వారిని ఆదుకోవడంలో టిడిపి ఎప్పుడు ముందంజలో ఉంటుందని మరొకసారి రుజువైందని ఐ టి డి పి తిరుచానూరు అధ్యక్షులు, పదో వార్డ్ మెంబర్ రమేష్ పేర్కొన్నారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పదవులను ప్రకటించిన విషయం విధితమే ఈ క్రమంలో తుడా చైర్మన్ గా టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి, డాలర్స్ గ్రూప్ అధినేత డాలర్స్ దివాకర్ రెడ్డి పదవి చేపట్టిన నేపథ్యంలో ఆయన అభిమానులు పెద్ద ఎత్తున విశేష కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం ఐటీడీపీ తిరుచానూరు అధ్యక్షుడు, దామినేడు పదో వార్డ్ మెంబర్ రమేష్ ఆధ్వర్యంలో అలిపిరి పాదాల మండపం వద్ద 1116 కొబ్బరికాయలను కొట్టి తమ మొక్కులను తీర్చుకున్నారు. అలాగే రుయా ఆసుపత్రి వద్ద, దామినేడు ఇందిరమ్మ గృహ సముదాయం వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుండే తమ నాయకుడు డాలర్స్ దివాకర్ రెడ్డి తుడా చైర్మన్ గా అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటీ మంత్రి నారా లోకేష్ ఎప్పుడు ముందంజలో ఉంటారని అన్నారు. రానున్న రోజుల్లో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం సుమారు 600 మంది పేదలకు అన్నదానం చేశారు.

# ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



టీజీఐఐసీ పరిధిలో లక్షా 75 వేల ఎకరాలను తాకట్టు పెట్టే కుట్రపూరిత స్కెచ్ వేసిన రేవంత్ రెడ్డి నా దగ్గర నిర్దిష్టమైన ఆధారాలు ఉన్నాయి.
టీజీఐఐసీని ప్రైవేటు లిమిటెడ్ నుంచి పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చడానికి ప్రభుత్వం రహస్య జీవోను విడుదల చేసింది.
కంపెనీ హోదాను మార్చడం ద్వారా మరిన్ని వేల కోట్ల రుణం పొందాలన్నది ప్రభుత్వ ఆలోచన తెలంగాణ భూములను స్టాక్ ఎక్స్ఛేంజిలో కుదువ పెట్టే కుట్ర జరుగుతోంది,
పెద్ద మొత్తంలో అప్పులు తీసుకోడానికి టీజీఐఐసీ ద్వారా ద్వారాలు తెరిచారు
కంపెనీ హోదా మార్పు విషయాన్ని ప్రజలకు చెప్పకుండా ఎందుకు దాచిపెట్టారు.
తెలంగాణ భూములను స్టాక్ ఎక్స్చేంజ్ లో తాకట్టు పెట్టాల్సిన అవసరం ఏమొచ్చింది?
స్టాక్ ఎక్స్చేంజ్ లో నష్టం జరిగితే తెలంగాణలో జమా చేసుకున్న భూముల భవితవ్యం ఏమిటి,
తెలంగాణ ప్రజల భవిష్యత్తుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కనీస ఆలోచన చేయకపోవడం దారుణంటీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి.
గత 16 నెలల పాలనలో సీఎం రేవంత్ రెడ్డి రూ 1.8 లక్షల కోట్లకుపైగా అప్పులు చేశారు.

# గవర్నర్ తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యా రు. మంత్రి శ్రీధర్ బాబుతో పాటు హైదరా బాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిశారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్త తల నేపథ్యంలో దేశంలో నెలకొన్న తాజా పరిస్థి తులు, తెలంగాణలో భద్రత విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను గవర్నర్ కు ముఖ్యమంత్రి వివరించారు.
అలాగే రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై కూడా వీరి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. అలాగే రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ పెండింగ్ పడుతూ వస్తున్న నేపథ్యం లో ఈ భేటీ రాజకీయం గానూ ఉత్కంఠగా మారింది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ‘అణుబూచి’ వల్లే యుద్ధం ఆగిందా...!?


భారత్–పాకిస్థాన్‌ల మధ్య హఠాత్తుగా కాల్పుల ఒప్పందం జరగడం వెనుక ఏమి జరిగింది..? ఎందుకు రెండు దేశాలు శాంతి ఒప్పందానికి వచ్చాయి. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ రెండు దేశాల మధ్య రాయబారాలు చేశాడు..? పాకిస్థాన్‌పై భారీగా యుద్ధం చేయడానికి అన్ని హంగులు సమకూర్చుకున్న భారత్ హఠాత్తుగా ఎందుకు వెనక్కు తగ్గింది...? సర్వ సిద్ధంగా ఉన్న సైన్యాన్ని వెనక్కు ఎందుకు రప్పించారు..? ఇలా ఎందుకు జరిగిందనే ప్రశ్నలకు చాలా జవాబులే ఉన్నాయి. వాస్తవానికి పాకిస్థాన్ తన పాత నక్క జిత్తులనే మరోసారి ప్రదర్శించిందని సైనికాధికారులు అంటున్నారు. ఆ దేశానికి యుద్ధం చేసే సామర్థ్యం లేదని, కానీ యుద్ధానికి ముందుగా వస్తుందని, దాన్ని కొనసాగించలేదని, అంతర్జాతీయంగా ఒత్తిడి తెచ్చి తరువాత తామే గెలిచామని ప్రకటించుకోవడం ఆదేశ ఆనవాయితీ అని, ఇప్పుడు మళ్లీ అదే పనిచేసిందని వారు అంటున్నారు. పహల్గాం దాడుల తరువాత భారత్ తనపైన విరుచుకు పడుతుందని పాకిస్థాన్‌కు తెలుసనని, గతంలో వలే భారత్ శాంతియుతంగా ఉండదని, దూకుడుగా వ్యవహరిస్తుందనే అంచనాతో పాకిస్థాన్ ముందుగానే అణు ఆయుధాల బెదిరింపులకు పాల్పడింది. ఆ దేశ మంత్రులు తమపై భారత్ దాడి చేస్తే అణ్వాయుధాలను వాడతామని పదే పదే బెదిరించారు.



అణు ఆయుధాల గురించి మాట్లాడే దేశం పాకిస్థానేనని, చివరకు ఉత్తర కొరియా కూడా ఇంత బాధ్యతారాహిత్యంగా మాట్లాడదని, కానీ పాకిస్థాన్ మాత్రం యధేచ్ఛగా అణ్వాయుధాలను ఉపయోగిస్తామని ప్రకటించడంతో..అంతర్జాతీయంగా ఒత్తిడి పెరిగిందని, దీంతో ఆపరేషన్ సిందూర్ ఆగిపోవాల్సి వచ్చిందంటున్నారు. ఆధునిక యుద్ధంలో అణ్వాయుధాల ప్రయోగం అంత చులకనగా జరగదని, కానీ..పాకిస్థాన్ హెచ్చరికలతో అమెరికా, ఇతర దేశాలు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందంటున్నారు. అయితే నిర్ధారణ కాని వార్తల ప్రకారం పాకిస్థాన్ అణుబాంబును ప్రయోగాత్మకంగా అఫ్ఘన్ సరిహద్దుల్లో పేల్చిందని, దీని వల్ల అక్కడ రిక్టర్ స్కేల్‌పై 4.5 కంపనాలు వచ్చాయనే ప్రచారం సాగుతోంది. దీన్ని అమెరికా నిర్ధారించుకుందని, దాంతోనే భారత్, పాకిస్థాన్‌ల మధ్య శాంతిఒప్పందం కుదిర్చిందనే ప్రచారం సాగుతోంది. అయితే...దీన్ని ఎవరూ నిర్ధారించడం లేదు. కాగా. .అణుబూచితోనే.. అంతర్జాతీయ ఒత్తిడి తెచ్చి కాల్పులు విరమణ ప్రకటన చేయించి...పాకిస్థాన్ తాను గెలిచానని సంబరాలు చేసుకుంటోంది. దీనిపై భారత్‌లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోంది.

# రాకెట్లా దూసుకెళ్లిన స్టాక్ మార్కెట్లు

సోమవారం నాడు భారత స్టాక్ మార్కెట్లు రికార్డులు సృష్టించాయి. ఉదయం మార్కెట్ తెరుచుకున్న వెంటనే లాభాలు నమోదు చేయడం ప్రారంభమైంది. ముందుగా గిఫ్ట్ నిఫ్టీ నాలుగు వందలకు పైగా లాభాలతో ప్రారంభమైంది. దీంతో..నిఫ్టీ ఆరంభంలోనే గ్యాప్ అప్ అయింది. గ్యాప్ అప్ తరువాత ఇక నిఫ్టీ, బ్యాంక్ నిఫ్టీ, సన్సెక్స్ ఇలా వరుసగా అన్ని సూచీలూ భారీ లాభాల్లో ముందంజ వేశాయి. భారత్–పాకిస్థాన్ మధ్య కాల్పుల ఒప్పందం నేపథ్యంలో ఉద్రిక్తతలు తక్కువ కావడంతో ఈ ర్యాలీ బలంగా సాగింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ సుమారు 82,500 వద్ద ముగిసింది, నిఫ్టీ 24,900 కిందగా ముగిసింది. ఈ రెండు సూచీలు సుమారుగా 3.7% పెరిగాయి.భారత్–పాకిస్తాన్ మధ్య కాల్పులు ఆపే ఒప్పందం వార్త మార్కెట్‌కు సానుకూల భావనను కలిగించింది.ఈ ఉత్సాహానికి మరో కారణం స్విట్జర్లాండ్ నుండి వచ్చిన సానుకూల వార్తలు. అక్కడ అమెరికా–చైనా మధ్య ఉన్న వాణిజ్య వివాదాలపై ఉన్నతస్థాయి చర్చలు జరగ్గా, రెండు దేశాలు “ముఖ్యమైన అవగాహన”కు వచ్చాయని సంకేతాలు ఇచ్చాయి. ఈ





వార్తల ప్రభావంతో అమెరికా స్టాక్ ఫ్యూచర్స్ 400 పాయింట్లు పెరిగాయి. ఈ గ్లోబల్ విశ్వాసాన్ని ఆసియా మార్కెట్లు కూడా ప్రతిబింబిస్తున్నాయి. జపాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా మార్కెట్లు కూడా ప్రారంభంలోనే లాభాలు నమోదు చేస్తున్నాయి. ఇది ప్రపంచంలో డీ–ఎస్కలేషన్ (ఉద్రిక్తతలు తగ్గించడం) మరియు ఆర్థిక సహకారం పట్ల ఆశలను వ్యక్తం చేస్తోంది.

మార్కెట్లు పెరగడానికి 3 ముఖ్యమైన కారణాలు:

**1. భారత్-పాకిస్తాన్ కాల్పుల విరమణ ఒప్పందం:**

సరిహద్దుల వద్ద కొన్ని రోజులుగా ఉద్రిక్తతలు పెరిగిన తర్వాత, భారత్ మరియు పాకిస్తాన్ కాల్పులు ఆపాలని ఒప్పందానికి వచ్చాయి. ఇది ప్రాంతీయ మార్కెట్లకే కాకుండా దౌత్య రంగానికి కూడా ఊపిరి పీల్చుకునే అవకాశం కల్పించింది. ఈ ఒప్పందం, ఇరు దేశాల సైనికాధికారుల మధ్య చర్చల తర్వాత కుదిరింది. దీనికి ముందు పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది మరణించడంతో భారత్ ఘాటుగా ప్రతిస్పందించింది.

**2. అమెరికా-చైనా వాణిజ్య చర్చలు:**

అమెరికా–చైనా మధ్య ఉన్న వాణిజ్య వివాదాలు కొంతవరకు పరిష్కార దిశగా నడుస్తున్నాయనే సంకేతాలు మార్కెట్లలో సానుకూలత కలిగించాయి. స్విట్జర్లాండ్‌లో జరిగిన చర్చల తర్వాత అమెరికా ఖజానా మంత్రి స్కాట్ బెసెంట్ ఈ సమావేశాలు “చాలా ఫలదాయకంగా” జరిగాయని చెప్పారు. చైనా ఉప ప్రధాని హే లిఫెంగ్ ఈ చర్చల ఫలితంగా “ముఖ్యమైన అవగాహన”కు వచ్చామని తెలిపారు. త్వరలోనే సంయుక్త ప్రకటన వెలువడనుంది.

**3. అమెరికా ఫ్యూచర్ మార్కెట్ల లాభాలు:**

అమెరికా తాలూకు స్టాక్ ఫ్యూచర్స్ 400 పాయింట్లు పెరిగాయి. ఇది అమెరికా–చైనా మధ్య ట్రేడ్ టారిఫ్ చర్చల్లో పురోగతికి సంకేతంగా భావిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు ఉదయం 9 గంటలకు (US Eastern Time) ఈ విషయంపై అధికారిక ప్రకటన చేయనున్నారు. గత శుక్రవారం డౌ జోన్స్ 119 పాయింట్లు తగ్గింది, ఎస్&P 500 స్వల్పంగా తగ్గగా, నాస్డాక్ తగ్గకుండా ముగిసింది.

# 1.32 కోట్లతో కె జి బి ఎస్ జూనియర్ మహిళా కళాశాల కు భూమి పూజ





మైదుకూరు(బ్రహ్మంగారి మఠం)మే12.



ఒక కోటి 32 లక్షల రూపాయలతో కేజీబీఎస్ మహిళా జూనియర్ కళాశాలకు సోమవారం ఉదయం మైదుకూరు శాసనసభ్యుడు పుట్టా సుధాకర్ యాదవ్ భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ పీవో నిత్యానందరాజు డి గురువిరెడ్డి కేజీబీవీ ప్రిన్సిపల్ అనూష ఎస్ఐ శివప్రసాద్ ఆర్ డబ్ల్యు ఎస్ వెంకటేష్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్ఆర్ శ్రీనివాసులురెడ్డి మల్లికార్జునరెడ్డి పూజ శివ సుధాకర్ సాంబశివారెడ్డి ఇతర సర్పంచులు ఎంపీటీసీలు తదితర నాయకులు తో పాటు కేజీబీఎస్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు అనంతరం శాసనసభ్యులు పాఠశాల మొత్తం పరిశీలన చేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అనూష గారు పాఠశాలకు సంబంధించిన పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకురాగా తక్షణ మే ఆ పనులను పూర్తి చేయాలని ఆయా శాఖలకు చెందిన అధికారులను ఆదేశించారు

# ఆక్వాకల్చర్ శాస్త్రవేత్త ఆత్మహత్య

**కావేరిలో డాక్టర్ సుబ్బన్న అయ్యప్పన్ బాడీ**

బెంగళూరు: ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసిఎఆర్) మాజీ డైరెక్టర్ జనరల్, ప్రముఖ ఆక్వాకల్చర్ శాస్త్రవేత్త డాక్టర్ సుబ్బన్న అయ్యప్పన్ (69) శ్రీరంగపట్నంలోని కావేరి నదిలో శవమై కనిపించారు. ఆయన కనిపించడం లేదని ఆయన బంధువులు రెండు రోజుల క్రితం విద్యారణ్యపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చేపల ఉత్పత్తికి సంబంధించిన నీలి విప్లవంలో ఆయన కీలక పాత్ర పోషించారు. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఫ్రెష్‌వాటర్ ఆక్వాకల్చర్ డైరెక్టర్ మరియు నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్ చైర్మన్ వంటి పదవులను ఆయన నిర్వహించారు. 2022లో దేశం ఆయనను పద్మశ్రీతో సత్కరించింది.

డాక్టర్ సుబ్బన్న అయ్యప్పన్ మైసూరులోని విశ్వేశ్వర నగర్ ఇండస్ట్రియల్ ఏరియాలోని అక్కమహాదేవి రోడ్డులో నివసిస్తున్నారు. ఆయన స్కూటర్ నది ఒడ్డున దొరికింది. ప్రాథమిక దర్యాప్తులో అతను మూడు రోజుల క్రితం శ్రీరంగపట్నంలోని సాయిబాబా ఆశ్రమం సమీపంలోని నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తెలిపారు. డాక్టర్ ఎస్ అయ్యప్పన్ మూడు రోజుల క్రితం తన ఇంటి నుండి బయటకు వెళ్లారు. అతను తిరిగి రాకపోవడంతో,

అతని కుటుంబ సభ్యులు పోలీసులకు కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. తరువాత పోలీసులు గాలింపులు చేపట్టగా కావేరి నదిలో ఆయన మృతదేహం కనిపించింది. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం మైసూర్‌లోని కెఆర్ ఆసుపత్రికి తరలించారు. మరణానికి కారణం ఇంకా స్పష్టంగా తెలియలేదు.

# జిల్లాలో ఆదర్శ విద్యా మండలం గా తీర్చిదిద్దుతా.

## మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్

మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) మే 12

కడప జిల్లాలో బ్రహ్మంగారిమఠం మండలాన్ని ఆదర్శ విద్యా మండలంగా తీర్చిదిద్దుతామని మైదుకూరు శాసనసభ్యులు శ్రీ పుట్ట సుధాకర్ యాదవ్ గారు ధీమా వ్యక్తం చేశారు సోమవారం మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించి అందులో మహిళా జూనియర్ కళాశాల భవనాలకు భూమి పూజ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠం మండలంలో ఇప్పటికే మోడల్ స్కూల్ లతోపాటు నవోదయ పాఠశాల కు కూడా ఇటీవలే భూమి పూజ చేసామన్నారు ఈ పాఠశాలల ద్వారా కడప జిల్లాలోని ఆదర్శ విద్యా మండలంగా తీర్చిదిద్దామని శాసనసభ్యులు పేర్కొన్నారు అది కాకుండా బ్రహ్మంగారిమఠం నా సొంత మండలం అని ప్రత్యేక శ్రద్ధతో విద్య పట్ల కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఆట స్థలం లేదని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ అనూష తెలపడంతో అక్కడ పిల్లలు ఆడుకునేందుకు అన్ని రకాలుగా ఉపయోగపడే విధంగా పాఠశాల కు పాత స్థలాన్ని ఏర్పాటు చేస్తామని అందుకు కావలసిన స్థల సేకరణ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు అలాగే కేజీబీఎస్ పాఠశాలలో ఇప్పటికే సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫర్ ఉండటం వల్ల విద్యుత్తు తో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలపడంతో వెంటనే డబుల్ పేస్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు విద్యార్థులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గమనించిన శాసనసభ్యులు అక్కడ హ్యాండ్ పంపును వెంటనే ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు అలాగే కస్తూర్బా పాఠశాలలో లైటింగ్ తక్కువ ఉందని దానికి కావలసిన విద్యుత్తు లైట్లు పాఠశాల లోపల వేయడంతోపాటు చుట్టూ ప్రహరీ గోడ చుట్టూ ప్రహరీ గోడ వెంట లైట్లు అమర్చారని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించడంతోపాటు తక్షణమే ఆ పని పూర్తి చేయాలన్నారు అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అప్డేట్ చేసి కళాశాలను నడుపుతుండటంతో అక్కడ లెక్చరర్ పోస్టులు ఖాళీగా ఉండటంతో సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి సంశుద్ధంతో ఫోన్లో మాట్లాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు దానికి స్పందించిన డిఇఓ గారు కావలసిన పోస్టులను పాఠశాల తెలిసేలోపు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే గారికి హామీ ఇచ్చారు అలాగే గ్రామీణ ప్రాంతాలలో ఉండే ప్రజలందరూ తమ పిల్లలను కేజీబీఎస్ తో పాటు జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో ఉన్నటువంటి కళాశాలలో చేర్పించి పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన విద్యార్థులు తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలు , కళాశాలలో విద్యార్థిని విద్యార్థులను విరివిగా చేర్పించాలని ఆయన పేర్కొన్నారు పాఠశాలలు కళాశాలలో కావలసిన అన్ని రకాల సదుపాయాలతో పాటు ల్యాబ్ తదితర పరికరాలను కూడా అన్నిచోట్ల ఏర్పాటు చేయించాలని సంబంధిత విద్యాశాఖ అధికారులను శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ కోరారు విద్యలో వెనుకబడిన ఈ మండలం రాబోయే రోజుల్లో జిల్లాలోని మొదటి స్థానంలో నిలిపి ఆదర్శ విద్యా మండలంగా తీర్చిదిద్దేందుకు కోసం తనతో పాటు సంబంధిత శాఖల అధికారులు కూడా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు విద్యాలయాల్లో ఎక్కడ ఏ సమస్యలు వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే స్పందించి ఆ సమస్యలను పరిష్కరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ పీవో నిత్యానందరాజు డీఈ గురివిరెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ అనూష ఆర్ డబ్ల్యు ఏ ఈ వెంకటేష్ తో పాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి పార్టీ నాయకులు ఎస్ఆర్ శ్రీనివాసులురెడ్డి మల్లికార్జునరెడ్డి సాంబశివరెడ్డి పూజా శివ మల్లేపల్లి సుధాకర్ నాగయ్య శీలం నరసింహులు తదితర నాయకులు తో పాటు కార్యకర్తలు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా సమస్యలను పరిష్కరించాలి

## ఇంచార్జి కలెక్టర్ డా.బి.నవ్య

కర్నూలు, మే 12:- అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా సమస్యలను పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా ఇంచార్జి కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం ఇంచార్జి కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ అధికారులను ఆదేశించారు....పిజిఆర్ఎస్ కు సంబంధించి రీఓపెన్ కేసుల మీద ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను అలసత్వం వహించకుండా పెండింగ్ లో లేకుండా ఎప్పటికపుడు చూడాలన్నారు...అలాగే అర్జీదారులతో గౌరవపూర్వకంగా వ్యవహరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి కర్నూలు ఆర్డీఓ వద్ద 23, ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 23, పత్తికొండ ఆర్డీఓ వద్ద 7, సర్వే ఏడి వద్ద 2, వ్యవసాయ శాఖ, డిఆర్డిఏ పిడి, డ్వామా పిడి ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

గ్రామ సభల ద్వారా అర్హులైన కౌలు రైతులను గుర్తించండిగ్రామ సభల ద్వారా అర్హులైన కౌలు రైతులను గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ తహసిల్దార్ లను ఆదేశించారు.. తద్వారా గుర్తించిన కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు ఇప్పించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. 25 వేల సిసిఆర్సి కార్డుల జారీ చేయాలని జిల్లాకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు.. ముందుగానే అర్హులైన కౌలు రైతులను గుర్తించి వారికి సీసీఆర్సీ కార్డులు ఇప్పించిన ఎడల వారు ప్రైవేట్ వ్యక్తుల వద్ద డబ్బులు తీసుకోకుండా బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించే విధంగా తగిన చర్యలు తీసుకోవచ్చునన్నారు.. గ్రామసభలు ఏర్పాటు చేసుకునేందుకు షెడ్యూల్ ను తయారు చేసుకోవాలని, అదే విధంగా గ్రామసభలు ఎప్పుడు నిర్వహిస్తున్నారనే విషయాన్ని ప్రజలకు ముందుగానే తెలియచేయాలని సూచించారు. దేవాదాయ శాఖ , వక్ఫ్ శాఖల అధికారులు కూడా ఈ అంశంలో తగిన చర్యలు తీసుకోవాలని, వాటికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఇంచార్జి కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# 5 రోజులలో విచారణ చెయ్యకపోతే రిలే దీక్ష

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీవీరభోగ వసంత వెంకటేశ్వర స్వామి శివైక్యం చెందిన నాటి నుంచి నేటి వరకు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం అనుబంధ దేవాలయం శ్రీ పోలేరమ్మ అమ్మవారి ఆలయం పరిసర ప్రాంతంలో జరిగిన అభివృద్ధి పనులు టెండర్లకు సంబంధించిన పనులపై సమగ్ర విచారణ జరిపించాలని భారతీయ జనతా పార్టీ బ్రహ్మంగారి మఠం శాఖ డిమాండ్ చేస్తుంది 15 రోజులలో విచారణ చెయ్యకపోతే రిలే దీక్షలను పార్టీ తరఫున చేపడతామని బ్రహ్మంగారి మఠం మండల అధ్యక్షులు చంద్ర ఓబుల్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా ఈ నాలుగు సంవత్సరాల కాలంలో అభివృద్ధి పనుల పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేశారని పనులు కనిపించడం లేదన్నారు. దాతల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న వారి పేర్లు శిలాఫలకాల పై వేయకపోవడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామన్నారు . తల నీలాల వెంట్రుకలు నిత్యవసర వస్తువుల సరఫరా పై సమగ్ర చేపట్టాలన్నారు వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో జరిగిన అవినీతిపై కూటమి ప్రభుత్వములోనైనా నిగ్గు తేల్చాలన్నారు

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో కొన్ని వినతులు.

ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ (%AIYF%) స్టేట్ కౌన్సిల్... స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాసులు, నగర కార్యదర్శి బి.నాగరాజు, నగర అధ్యక్షులు బీరప్ప, తదితరులు... కర్నూలు నగరం లో గత చాలా రోజుల నుండి కలర్స్, అనూష్, హెర్ అండ్ స్కిన్ సెంటర్లు ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుపుతూ ప్రజల ఆరోగ్యం ఇబ్బంది పడేలా చేస్తున్నారు. కావున అలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు.హొలగుంద మండలం మార్లమడికి గ్రామ రైతులు కె కర్రెన్న, నల్లారెడ్డి, ఎన్ భాస్కర్, గోవర్ధన్, రాము, తదితర రైతులు, మా గ్రామములో ఈ సంవత్సరం జొన్న పంట వేసినాము, రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లై వారిచే జొన్నలను కొనుగోలు చేశారు, అయితే ఇంకా కొంతమంది రైతుల వద్ద దాదాపు 700 క్వింటాళ్ల జొన్నలు ఉన్నాయి, వాటిని కూడా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కర్నూలు నగరం గోపినగర్ నివాసి జగన్నాథ్ రెడ్డి, నాకు కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామ పొలిమేరలో సర్వేనెంబర్ 405 లో ఒక్క ఎకరా 49 సెంట్లు, సర్వేనెంబర్ 410 లో ఒక్క ఎకరా 68 సెంట్లు భూమి కలదు, ఈ భూమి మా పెద్దల ఆస్తి ఈ భూమి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం


# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు

**ఉదయం న్యూస్ వనపర్తి.**



వనపర్తి జిల్లా న్యూస్..
ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.... ( నేడే సోమవారం) వనపర్తి జిల్లా కలెక్టర్ రేట్ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజావాణి ఫిర్యాదలను స్వీకరించారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రసంగిస్తూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ. ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. పంజాగుట్ట ప్రజా దర్బార్ ముఖ్యమంత్రి ఫిర్యాదులను మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు. జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.( నేడు సోమవారం) ప్రజావాణి ఫిర్యాదులు మొత్తం 66 వచ్చాయి చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. వనపర్తి జిల్లా అదునపు( రెవిన్యూ) కలెక్టర్ జి. వెంకటేశ్వర్లు. వనపర్తి జిల్లా జడ్పీ సీఈఓ అదునపు లోకల్ బాడీస్ స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య. జిల్లా డి ఆర్ డి అధికారియాలు ఉమాదేవి. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్. వనపర్తి జిల్లా కలెక్టర్ సీసీ కిరణ్ కుమార్ రెడ్డి. వివిధ శాఖల అధికారులు ఫిర్యాదు దారులు తదితరులు ఉన్నరు.

# పిడుగురాళ్ల అభివృద్ధి పై నేడు సమీక్ష సమావేశం

**గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పిలుపు**

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, మే 12 :**



పిడుగురాళ్ల పట్టణ అభివృద్ధి పై మంగళవారం గురజాల ఎమ్మెల్యే యరపతినేని సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు స్థానిక జానపాడు రోడ్డు నందు గల శు భమస్తు కల్యాణ మండపంలో పిడుగురాళ్ల పట్టణానికి కావలసిన జరిగే మరియు జరగబోయే అభివృద్ధి పనుల గురించి శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పట్టణంలో నివసించే మేధావులు, వ్యాపారస్తులు విద్యావంతులు అందరితో సమీక్ష సమావేశం నిర్వహిం చనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం సిబ్బంది తెలిపారు. కాబట్టి పట్టణంలోని అందరూ ఈ సమావేశంలో పాల్గొని పట్టణ అభివృద్ధి కోసం తగిన సలహాలు సూచనలు ఇవ్వవలసిందిగా ఎమ్మెల్యే యరపతినేని కోరారు.

# శ్రీశైల గిరిప్రదక్షణ

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**

పౌర్ణమి సందర్భంగా సోమవారం రోజు 12.05.2025 దేవస్థానం శ్రీశైల గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.సోమవారం రోజు సాయంత్రం శ్రీస్వామి అమ్మవార్ల మహామంగళహారతుల అనంతరం ఈ గిరిప్రదక్షిణ ప్రారంభవుతుంది.ఆలయ మహాద్వారం నుండి మొదలైన ఈ ప్రదక్షిణ గంగాధరమండపం, అంకాళమ్మ ఆలయం, నందిమండపం, బయలువీరభద్రస్వామి ఆలయం నుండి అలంకారేశ్వర ఆలయం మీదుగా వలయ రహదారిపైకి చేరుకుంటుంది. అక్కడి నుండి సారంగధర మఠం మీదుగా సాగి హేమారెడ్డి మల్లమ్మ మందిరం వద్దకు చేరుకుంటుంది. హేమారెడ్డి మల్లమ్మ మందిరం నుంచి మహిషాసురమర్దిని, రుద్రాక్షమఠం, విభూతిమఠాల మీదుగా రుద్రవనంలోకి చేరుకుంటుంది.రుద్రవనం నుంచి నందిమండపం వద్దకు రావడంతో ఈ గిరి ప్రదక్షిణ ముగుస్తుంది.శ్రీశైలక్షేత్రములోని ప్రాచీనమఠాలను, ఆలయాలను భక్తులచేత దర్శింపజేయిస్తూ వారిలో భక్తిభావాలను మరింతగా పెంపొందింపజేయాలని, అదేవిధంగా క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడంలో భాగంగా ఈ గిరిప్రదక్షిణను నిర్వహించడం జరుగుతోంది.గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులందరికీ ప్రదక్షిణానంతరం శ్రీస్వామివార్లదర్శనం కల్పించబడుతోంది

# చెంచుల గిరిజన.సమస్యలు పరిష్కరించాలి

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం ప్రాజెక్ట్**




ప్రకాశం జిల్లా కలెక్టర్ కొమరం గిరిజన సంఘం గౌరవ అధ్యక్షులు వై అసిర్వాదం వినతి పత్రం ప్రకాశం జిల్లాలో జిల్లా కలెక్టర్ ఆఫీస్ నందు వినతిపత్రం కొమరం భీమ్ గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆశీర్వాదం. ప్రకాశం జిల్లా దోర్నాల మండలంలో పరిధిలో. పెద్దోడుట్ల చెంచు గిరిజన కుటుంబాలకు సాగు భూమిని ఎకరాలు కుటుంబానికి ఇవ్వాలని. వారికి వత్తులు కల్పించాలని. వారి కుటుంబాలను ఆదుకోవాలని. అదేవిధంగా నందిగూడెం సమీపంలో ఎర్ర గురవ నివాసముంటున్న చెంచు గిరిజన కుటుంబాలకు సమస్య పరిష్కరించాలని. ఇళ్ల నిర్మాణం చేపట్టాలని కరెంటువీధిలైట్ల తో పాటు ఆధార్ రేషన్ కార్డు లేని వారికి కల్పించాలని వితంతు వృద్ధాప్య వికలాంగుల ఒంటరి మహిళ పింఛన్లు మంజూరు చేయాలని. వారి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని. అర్జీయడం జరిగింది ఈ కార్యక్రమంలో కొమరం భీం ఆదివాసి గిరిజన సంక్షేమ సంఘం . దోర్నాల మండల కార్యదర్శికే వెంకటేశం భ్రమరాంబ. గంగన్న గిరిజనులు చెంచు గిరిజనులు పాల్గొన్నారు.

# ఎవరి కొరకు ఎవరు సంపాదిస్తున్నారు? ఎవరి కొరకు ఎవరు బ్రతుకుతున్నారు

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

ఏంటి రామారావు తెలుగుదేశం పార్టీ పెట్టి అధికారంలోకి వచ్చాడు తర్వాత ఎవరికి దక్కింది, స్వాతంత్రం కొరకు ఎంతోమంది బలయ్యారు కానీ స్వాతంత్రం పేరు ఎవరికి దక్కింది
తెలంగాణను ఎంతో కష్టపడి ప్రాణత్యాగాలు చేసి ఎవరు సాధించారు అ పేరు ఎవరికి దక్కింది ఎవరు అనుభవించారు.



ఒక వ్యక్తి బాగా డబ్బు సంపాదించి కూడబెట్టి సంతానం మగ పిల్లలు లేకపోవడంతో ఆడబిడ్డలు ఉంటే అల్లుడిని ఇల్లరికం తెచ్చుకుంటే ఆ ఆస్తి అంతా ఎవరు అనుభవిస్తారు?
కష్టపడి రూపాయి రూపాయి జమ చేసుకొని బంగారం కొనుక్కొని బంగారం ఒంటినిండా పెట్టుకోని పెళ్లికి వెళ్లి వచ్చేటప్పుడు ఏ దొంగనో ఎత్తుకొని వెళ్తాడు,
తేనెటీగలు ఎంతో కష్టపడి తేనెను పోగుచేస్తాయి అది ఎవరో దొంగిలిస్తారు
ఒక వ్యక్తి ఎంతో కష్టపడే జ్ఞానాన్ని సంపాదిస్తాడు అ జ్ఞానం తన సంతానానికి దక్కుతుందన్న గ్యారెంటీ లేదు దానికి ఎవరు అర్హులో వారే జ్ఞానాన్ని పొందుతారు.
ఎవరు ఎలా సంపాదించిన ఎవరికి దక్కాలో అది వారికే దక్కుతుంది తాను అనుభవించొచ్చు అనుభవించక పోవచ్చు,
ఎవరికి ప్రాప్తం ఉందో వారే అనుభవిస్తారు.
ఒక బడా వ్యాపారవేత్త, ఎంతో ఇష్టపడి పెళ్లి ఒక అందమైన అమ్మాయిని చేసుకున్నాడు, కొంతకాలం తర్వాత ముచ్చటపడి తన భార్యకు 100 కోట్ల ఆస్తిని బదిలి చేసాక తర్వాత అంతలోనే అకస్మాత్తుగా చనిపోయాడు. తర్వాత ఆమె తన భర్త కింద పనిచేస్తున్న ఒక యువకుడిని పెళ్లి చేసుకుంది ఎంతో ఇష్టపడి
అ యువకుడు ఇన్నాళ్లు నేను నా బాస్ కింద పని చేస్తున్నానని అనుకున్నాడు, కానీ
నా బాసే నాకోసం పనిచేసి ఇంత సంపద కూడ బెట్టాడు అని అప్పుడు అనుకున్నాడు. చూశారా:ఈ చిన్న చిన్న విషయాలు ఎంతో నేర్పిస్తుంది అర్థం చేసుకుంటేఎంత సంపాదించామన్న దానికన్నా ఎంత ఎక్కువ కాలం ఆరోగ్యంగా, సంతృప్తిగా జీవించాం అన్నది ముఖ్యం.
ఆరోగ్యమైన జీవితం కోసం శ్రమించండి.
ఎంత ఖరీదైన సెల్ ఫోన్ లోనైనా 75% యాప్స్ వృధా,ఖరీదైన కారులో కూడా 75% వేగం ఉపయోగం లేనిది.ఖరీదైన విలాసవంతమైన భవనంలో కూడా 75%వృధాగా ఖాళీగా ఉంటుంది.ప్రతి వ్యక్తిలో 75% టాలెంట్ నిరుపయోగంగా ఉంటుంది మిగిలిన 25% ప్రతిభను సమర్థవంతంగా వాడడం ముఖ్యం.
మీ బట్టల్లో 75% చాలా తక్కువగా ఉపయోగిస్తారు.మన సంపాదనలో 75% తరవాతి తరాలకోసం వాడ్తాం. దాహం వేయక పోయినా తరచూ మంచినీళ్ళు త్రాగండి.మీరే కరెక్ట్ అని తెలిసినా తగ్గి ఉండడంలో తప్పులేదు.

# మల్లమ్మ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**



శ్రీశైల మల్లికార్జునస్వామివారి పరమ భక్తులలో ఒకరైన హేమారెడ్డి మల్లమ్మ వారి జయంత్యోత్సవం వైశాఖ పౌర్ణమిని పురస్కరించుకుని గోశాల సమీపంలో గల మల్లమ్మ (మల్లమ్మకన్నీరు) మందిరంలో సోమవారం రోజు 12.05.2025 సంప్రదాయబద్ధంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మల్లమ్మవారికి పంచామృత అభిషేకం, జలాభిషేకం తదితర విశేషపూజలు జరిపించబడ్డాయి.ఈ విశేషకార్యక్రమంలో భాగంగా ముందుగా జయంత్యోత్సవ సంకల్పం పఠించబడింది. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజ జరిపించబడింది. అనంతరం స్తోత్ర పారాయణలతో మల్లమ్మవారికి అభిషేకం, అర్చన జరిపించబడ్డాయి.చివరగా మల్లమ్మను స్తుతిస్తూ పలు భక్తిగీతాలు ఆలాపించబడ్డాయి.కాగా శ్రీశైల మల్లికార్జున స్వామివారి పరమ భక్తులలో హేమారెడ్డి మల్లమ్మ ఒకరు. మల్లమ్మ తల్లిదండ్రులకు సంతానం లేని కారణంగా సంతానం కోసమై వారు మల్లికార్జునస్వామి వారిని సేవిస్తారు. ఒకనాడు మల్లికార్జునస్వామి కలలో కనిపించి వారికి కుమార్తె కలుగుతుందని, ఆమె వలన వారి వంశం చరితార్థం అవుతుందని తెలియచెబుతాడు.మల్లికార్జునస్వామి అనుగ్రహముతో మల్లమ్మ జన్మించింది. మల్లమ్మకు బాల్యం నుండే మల్లికార్జునస్వామివారిపై భక్తి అలవడింది.యుక్త వయస్సు రాగానే మల్లమ్మకు తల్లిదండ్రులు వివాహం జరిపిస్తారు. మల్లమ్మ అత్తవారింట అడుగు పెట్టిన వేళావిశేషంతో వారి ఆస్తిపాస్తులు ఎంతగానో పెరుగుతాయి. మల్లమ్మ సహృదయం కారణంగా అందరు కూడా మల్లమ్మను గురించి గొప్పగా చెప్పుకుంటారు.దాంతో మల్లమ్మ తోటికోడలు మరియు ఆమె అత్తగారు మల్లమ్మను ఎన్నో కష్టాలు కలిగిస్తారు. అయినప్పటికీ ఎప్పటికప్పుడు మల్లికార్జున స్వామివారు ఆమె కష్టాలను పరిహరిపంజేస్తుంటాడుచివరకు చెప్పుడు మాటలు విని మల్లమ్మ భర్త ఆమె శీలాన్ని శకించి, మల్లమ్మ మెడను నరకబోతాడు. అప్పుడు మల్లికార్జునస్వామి వారి మహిమతో వెంటనే అతని చేతిలోని కత్తి రెండు ముక్కలవుతుంది.దాంతో వాస్తవాన్ని
తెలుసుకున్న
భర్త మరియు కుటుంబ సభ్యులు మల్లమ్మను మన్నించమని వేడుకుంటారు. అయినప్పటికి లౌకిక జీవితంపై విరక్తి కలిగిన మల్లమ్మ వైరాగ్యంతో కుటుంబాన్నంతా వదిలివేసి శ్రీశైలక్షేత్రానికి విచ్చేసి స్వామివారిని సేవిస్తూ, క్షేత్రానికి విచ్చేసే భక్తులకు శివతత్త్వాన్ని బోధిస్తూ చివరకు శివసాయుజ్యం పొందిందని చెప్పబడుతోంది.కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాదికాలలో కార్యనిర్వహణాధికారి శ్రీయం. శ్రీనివాసరావు, అర్చక స్వాములు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్లక్ష్యపు శిశువులకు అండగా ఊయలు:

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




కరీంనగర్ ఎంసీహెచ్ లో క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్ ప్రారంభంఅప్పుడే పుట్టిన శిశువును వద్దనుకునే వారు నిర్లక్ష్యంగా రోడ్లపై, చెత్త కుప్పల్లో వదిలి వేయవద్దని, శిశువుల సంరక్షణ ఏర్పాటుచేసిన ఊయల క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్,లో వదిలి వెళ్లాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.
సోమవారం జిల్లా కేంద్రంలోని మాత శిశు సంరక్షణ కేంద్రం ఎంసీహెచ్, లో ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మహిళా శిశు, సంక్షేమశాఖ, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిశువుల స్వీకరణ కేంద్రం ను కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. అప్పుడే పుట్టిన శిశువులను వద్దనుకునేవారు ఊయలను సద్వినియోగం చేసుకోవచ్చని సూచించారు. శిశువులకు అనారోగ్య సమస్యలు ఉన్నా వైద్యం అందించి శిశుగృహకు తరలించి పెంచి పెద్ద చేస్తారని అన్నారు. ఈ ఊయల వద్ద ఎలాంటి సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండదని, ఊయలలో వేసిన వారిపై నిఘా, విచారణ వంటివి ఉండవని తెలిపారు. వివరాలు వెల్లడించినప్పటికీ అవి గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. నేరుగా శిశువును అప్పగించాలనుకునే వారు 9490881098 నెంబర్ కు సమాచారం ఇవ్వవచ్చని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. శిశువులను రోడ్ల పైన, చెత్తకుప్పల పైన వదిలేయడం వల్ల మరణించే అవకాశం ఉందని, ఎంతోమంది పిల్లలు లేని దంపతులు దత్తత కోసం ఆశ్రయిస్తున్నారని తెలిపారు. వదిలి వేసిన శిశువులను చట్టప్రకారం దత్తత ఇస్తారని వివరించారు. ఆపదలో చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098ను సంప్రదించాలని సూచించారు. త్వరలో జిల్లాలోని జమ్మికుంట, హుజురాబాద్, చొప్పదండి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఊయలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. బస్టాండ్ లో రైల్వేస్టేషన్లలోనూ ఊయల ప్రారంభిస్తామని వివరించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిఎంహెచ్వో వెంకటరమణ, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంఓ నవీన, డీసీపీఓ పర్వీన్, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.
జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఊయలను డీఎంహెచ్వో వెంకటరమణ, డీడబ్ల్యూఓ సరస్వతి ప్రారంభించారు.

# పాక్ ఆక్రమిత కాశ్మీర్ పై ట్రంప్?నకు షాక్ ఇచ్చిన ప్రధాని మోదీ:

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**




ఆక్రమిత కాశ్మీర్‌పై ప్రధాని మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు పాక్ ఆక్రమిత కాశ్మీర్ అంశంపై మధ్యవర్తులు అవసరం లేదని ప్రధాని తేల్చి చెప్పారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను భారత్‌కు అప్పగించడం మినహా పాకిస్థాన్‌కు మరో మార్గం లేదని ఆయన అన్నారు. కాశ్మీర్ అంశం పరిష్కరించు కునేందుకు తాము మధ్యవర్తిత్వం వహిస్తామని అమెరికా చెప్పిన వేళ ప్రధాని వ్యాఖ్యలు ఒక్కసారిగా హీటెక్కించాయి. కాశ్మీర్ విషయంలో భారత్ వైఖరి ఎప్పుడూ ఒక్కటేనని మోదీ కుండ బద్దలు కొట్టారు. కాశ్మీర్ విషయంలో ఇంతకు మించి మాట్లాడేదేమీ లేదని సుస్పష్టం చేశారు. ఉగ్రవాదులను అప్పగించే విషయంపై పాక్ మాట్లాడితే.. మేమూ మాట్లాడు తామని ప్రధాని మోదీ చెప్పారు. ఇక త్రివిధ దళాల అధిపతులకు మోదీ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగిసిపోలేదని అన్నారు. పాక్ దాడులకు దిగితే, భారత్ సైతం ఎదురుదాడి చేస్తుందని ప్రధాని మోదీ హెచ్చరించారు.
పాక్ కాల్పులకు దిగితే గట్టిగా బదులివ్వండంటూ త్రివిధ దళాల అధిపతులకు ప్రధాని మోదీ సూచించారు. అటు నుంచి తుపాకీ గుళ్లు వస్తే భారత్ నుంచి మిస్సైల్స్ ప్రయోగించాలని తెలిపారు. ఆపరేషన్ సింధూర్‌తో ప్రపంచానికి కొత్త సందేశం పంపామన్నారు. ఉగ్ర శిబిరాల సహా హెడ్ క్వార్టర్స్‌ను ధ్వంసం చేశామని చెప్పారు. వైమానిక దాడుల తర్వాత పాకిస్థాన్ చేతులెత్తేసిందని ఆయన పేర్కొన్నారు. సింధూ జలాల ఒప్పందాన్ని సీమాంతర ఉగ్రవాదంతో ముడిపెట్టామని.. ఉగ్రదాడులు ఆగే వరకు ఒప్పందం నిలుపుదలలోనే ఉంటుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.
మరోవైపు భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన కొన్ని గంటలకే ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ఆదివారం అత్యున్నత స్థాయి సమావేశం జరిగింది. ప్రధాని మోదీ నివాసంలో జరిగిన ఈ భేటీకి త్రివిధ దళాల అధిపతులు, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తోపాటు విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్ జయశంకర్ హాజరయ్యారు. అత్యున్నత స్థాయి అధికారులతో జరిగిన ఈ సమావేశంలో ప్రధాని మోదీ పైవిధంగా స్పందించారు. ఇక వరుసగా నాలుగు రోజులు పాటు పాకిస్థాన్ క్షిపణులు, డ్రోనులతో భారత్‌పై దాడులకు తెగబడింది. వీటిని భారత్ తిప్పికొట్టింది.
ఇంతలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణను ఆయన ప్రకటించారు. ఆ తర్వాత భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కాల్పులు విరమణను ఇరు దేశాలు పాటిస్తున్నాయంటూ ఆయన కీలక ప్రకటన చేశారు. అయితే ఈ ప్రకటన చేసిన కొన్ని గంటలకే పాకిస్థాన్ తన తెంపరితనాన్ని మరోసారి చాటింది. భారత్ సరిహద్దు భూభాగంలోకి కాల్పులు జరిపింది. వీటిని భారత్ సైన్యం తిప్పికొంది.
ఇలాంటి పరిస్థితులు నెలకొన్న వేళ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ. పార్లమెంట్ ఉభయ సభల సమావేశాలు ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఇదే అంశంపై ఇప్పటికే ప్రధాని మోదీకి ఏఐసీసీ
అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే సైతం లేఖ రాసిన విషయం విధితమే.
ఏప్రిల్ 22వ తేదీ జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 26 మంది మరణించారు. దీంతో పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అలాగే పాకిస్థాన్ సైతం భారత్‌కు వ్యతిరేకంగా స్పందించింది. ఆ క్రమంలో భారత్‌కు వ్యతిరేకంగా కీలక నిర్ణయాలు తీసుకుంది. దీంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు ఉప్పు నిప్పుగా మారాయి.
అలాంటి వేళ పాకిస్థాన్‌తో పాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాదులే లక్ష్యంగా దాడులు నిర్వహించింది. దీనికి ఆపరేషన్ సిందూర్ అని భారత్ పేరు పెట్టింది. ఈ దాడి తర్వాత భారత్‌లోని సరిహద్దు వెంబడి ఉన్న రాష్ట్రాలపైకి పాకిస్థాన్ క్షిపణులు, డ్రోనులతో దాడులకు తెగబడింది. వాటిని భారత్ తిప్పి కొట్టింది. ఈ నేపథ్యంలో ఇరుదేశాల మధ్య యుద్ధం తప్పదన్నట్లుగా పరిస్థితులు వేడెక్కాయి. అలాంటి వేళ అమెరికా జోక్యం చేసుకొని ఈ రెండు దేశాల కాల్పుల విరమణ పాటిస్తాయని స్పష్టం చేసింది.

# ట్రంప్ నమ్మదగిన అధినేత కాదు !

ప్రపంచంలో ఇప్పటకే రెండు యుద్దాలు కొనసాగుతున్నాయి. వాటిని నివారించే ప్రయత్నంలో టకరంప్ విఫలం అయ్యారు. ఎన్నికల ప్రచారంలోయుద్ధ నివరాణకు కృషి చేస్తానని ట్రంప్ చేసిన హామీ విఫలం అయ్యింది. రష్యా–ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ట్రంప్ అపలేక పోయారు. సరికదా ఉక్రెయిన్‌కు అమెరికా ఆయుధాలను సరఫరా చేసింది. అలాగే పాలస్తీనాపై ఇజ్రాయిల్ విరుచుకు పడుతోంది. అక్కడా ఇజ్రాయిల్‌కు అమెరికా ప్రత్యక్ష మద్దతు కొనసాగుతోంది. ఇజ్రాయెల్ కూడా హమాస్ ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా యుద్ధంచేస్తోంది. ఈ యుద్ధాన్ని కూడా ఆపేందుకు ట్రంప్ ప్రయత్నించలేదు. భారత్ –పాక మధ్య అసలు యుద్ధమే మొదలు కాలేదు. కేవలం కాల్పులు మాత్రమే సాగుతున్నాయి. భారత్‌పై ఉగ్రదాడి నేపథ్యంలో ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. వందమంది ఉగ్రవాదులను మట్టుబెట్టింది. అందులో భారత్ కోరుతున్న ఉగ్రవాదులు కూడా ఉన్నారు. కానీ ఎక్కడా జనావాసలు లక్ష్యంగా దాడులకు దిగలేదు. కానీ దీనికి ప్రతిగా పాకిస్థాన్ జనావాసాలు లక్ష్యంగా దాడులకు తెగబడింది.
ఈ క్రమంలో భారత్ పాక్ ఎయిర్ బేస్‌లు మొదలు అనేక చోట్ల దాడులు చేయడంతో పాటు, పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టింది. కేవలం ప్రతిదాడులకు మాత్రమే భారత్ దిగింది. ఇక్కడ యుద్ధం అన్నదే లేదు. మరి డోనాల్డ్ ట్రంప్ ఇరు దేశాల్లో జోక్యం చేసుకుని యుద్ధ నివారణకు చర్యలు తీసుకున్నానని ఎలా చెబుతారు. పాక్ ఉగ్రవాదంలో అమెరికా కూడా నష్టపోయింది. ఈ తరుణంలో పాక్‌కు ఐఎంఎఫ్ రుణం ఇప్పించాల్సిన అవసరం ఏముందు. ట్రంప్‌కు ఎందుకు ఇక్కడ జోక్యం చేసుకోవాలని అనిపించిందన్నది ముందుముందు తేలనుంది. ఇకపోతే కాశ్మీర్ గురించి, భారత్ గురించి మాట్లాడే సమయంలో చరిత్ర కూడా తెలియకుండా ట్రంప్ అతితెలివితో వ్యవహరించారు. కాశ్మీర్ సమస్యల వెయ్యేళ్ల నుంచి ఉందని అంటూ తన డొల్లతనాన్ని బయటపెట్టుకున్నారు. నిజానికి కాశ్మీర్ సమస్య పరిష్కరించాలని భారత్ ఏనాడూ ఎవ్వరినీ కోరలేదు. భారత్– పాకిస్తాన్‌తో తమ వాణిజ్యాన్ని మరింత పెంచుకుంటామని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ చెప్పడంలోనే ఈ తతంగం ఉందని అర్థం చేసుకోవచ్చు. తమ జోక్యంతోనే ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ సాధించామంటూ గొప్పలు చెప్పుకున్న ట్రంప్..అమెరికా అసలు లక్ష్యమేంటో ఆదివారం మరో ప్రకటన ద్వారా వెల్లడించారు. వెయ్యేళ్ల కాశ్మీర్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం తాము మధ్యవర్తిత్వం వహిస్తామని చెప్పారు. ఓ దేశ అధ్యక్షుడు మరో దేశ సమస్య గురించి తెలియక పోవడం దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. అదే సమయంలో భారత్, పాక్ దేశాలతో వాణిజ్య అవకాశాలను గణనీయం గా పెంచుకుంటామని అసలు విషయాన్ని నిస్సిగ్గుగా అదే ప్రకటనలో వెల్లడించారు. కేవలం తన వాణిజ్య అవసరాల కోసం పాక్, భారత్‌లను వాడుకుంటానని చెప్పినందున మనం ట్రంప్ వ్యయహారశైలి పైనా అప్రమత్తంగా ఉండాల్సిందే. మధ్యవర్తిత్వం పేరిట జోక్యాన్ని పెంచుకొని అనేక దేశాల మధ్య ఆరని చిచ్చులా ఘర్షణలు రాజేసిన అమెరికా ఇప్పుడు భారత్, పాక్ విషయంలోనూ అదే ప్రయత్నం చేస్తోందని గుర్తించాలి. ట్రంప్ తాజా పోస్టుపై భారత్ ప్రభుత్వం, అమెరికా విదేశాంగ శాఖ కూడా స్పందించలేదు. అయితే 'వెయ్యి సంవత్సరాల' భారత్–పాకిస్తాన్ వివాదం గురించి ట్రంప్ తప్పుగా ప్రస్తావించడం ఇదే మొదటిసారి కాదు. 2019లో పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వం వహించడానికి సహాయం చేయమని ప్రధాని మోడీ అభ్యర్థించారని ట్రంప్ తెలిపారు. అయితే అప్పట్లో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో దీన్ని ఖండించింది. ఇలాంటి వ్యక్తి అమెరికాకు మరోమారు అధ్యక్షుడు అయ్యాక ఇటీవల అనేక గందరగోళ చర్యలు తీసుకున్నారు. దీంతో అమెరికాలో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ప్రజలు వీధుల్లోకి వచ్చి ప్రదర్శనలు చేశారు. ట్రంప్ తీరును దుయ్యబట్టారు. ఈ క్రమంలో మనం మన జాగ్రత్తల్లో ఉండాల్సిందే. ట్రంప్ చెప్పాడని పాక్‌ను నమ్మితే ప్రమాదమని గుర్తించాల.ఇ పహల్గాంలో భారత మహిళల సిందూరాన్ని నేలరాల్చిన పాక్ ముష్కరుల స్థావరాలపై భారత సైనిక, వైమానిక, రక్షణ దళాలు క్షిపణులతో అగ్నివర్షం కురిపించాయి

# మెడ నల్లగా మారిందా..



చాలా మందికి ముఖం తెల్లగా ఉన్నా మెడ మాత్రం నల్లగా ఉంటుంది. దీనికి చాలానే కారణాలు ఉన్నాయి. మరి ఈ సమస్య తగ్గడానికి కొన్ని టిప్స్ హెల్ప్ చేస్తాయి. అవేంటో తెలుసుకోండి.

మెడ నల్లగా మారిందా.. వీటిని రాస్తే మెరిసిపోతుంది..సెల్ఫ్ కేర్ అనేది చాలా ముఖ్యం. మన బాడీలోని ప్రతి అవయవసం అందంగా, శుభ్రంగా ఉండాలని కోరుకుంటాం. ముఖం దగ్గర్నుంచి పాదాల వరకూ ప్రతి అవయవం కూడా బ్యూటీఫుల్‌గా మెరవాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. ఈ నేపథ్యంలో అందరూ ముఖ సౌందర్యాన్ని కాపాడుకుంటారు. కానీ, మెడ భాగాన్ని నిర్లక్ష్యం చేస్తారు. దీంతో ముఖం మెరిసినట్లుగా మెడ అందంగా ఉండదు. దీనికి కూడా కొన్ని టిప్స్ ఉన్నాయి. అవేంటో తెలుసుకోండి.

ఆపిల్ సైడర్ వెనిగర్.. చర్మంలో పీహెచ్ స్థాయిలు తక్కువగా ఉన్నప్పుడు చర్మం నల్లగా మారుతుంది. అలాంటి సమస్యకి ఆపిల్ సైడర్ వెనిగర్ చక్కగా హెల్ప్ చేస్తుంది. ఇది మీ చర్మంలోని మృతకణాలను దూరం చేసి సహజ మెరుపుని అందిస్తుంది.

దీనికోసం మీరు రెండు టేబుల్ స్పూన్ల యాపిల్ సైడర్ వెనిగర్ తీసుకుని నాలుగు టేబుల్ స్పూన్ల నీటిలో వేసి బాగా కలపాలి. తర్వాత ఓ కాటన్ బాల్ తీసుకుని అందులో ముంచి మెడ భాగంలో అప్లై చేయండి. 10 నిమిషాల పాటు అలానే ఉంచి తర్వాత క్లీన్ చేయాలి. దీంతో సమస్య తగ్గిపోతుంది.

బంగాళాదుంప.. బంగాళదుంపల్లోనూ బ్లీచింగ్ లక్షణాలు ఉన్నాయి. ఇవి మీ చర్మ రంగుని మెరిపిస్తుంది. మెడపై మచ్చలు, మొటిమలు ఉన్నా దీనిని వాడొచ్చు.

ఏం చేయాలంటే.. ముందుగా బంగాళాదుంప తీసుకుని బాగా కడిగి క్లీన్ చేయాలి. దీనిని చక్కగా తురిమి రసం తీయాలి. ఇప్పుడు కాటన్ బాల్ తీసుకుని అందులో ముంచి మెడకి అప్లై చేయాలి. తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయాలి.

# జుట్టు పెరగాలంటే ఈ ఆయిల్స్‌తో మసాజ్...



జుట్టు బలహీనంగా మారితేనే జుట్టు చిట్లిపోతుంది. అదే విధంగా స్కాల్ప్ హెల్దీగా ఉంటేనే జుట్టు పొడుగ్గా, ఆరోగ్యంగా మెరుగ్గా అవుతుంది. అయితే, జుట్టుని కొన్ని ఆయిల్స్‌తో మసాజ్ చేస్తే జుట్టు బలంగా పెరిగి హెల్దీ, షైనీగా ఉంటుంది. అలాంటి కొన్ని ఆయిల్స్ గురించి తెలుసుకుందాం.



ఉసిరి నూనె.. ఈ ఆయిల్ ఆయుర్వేద పరంగా చాలా మంచిది జుట్టుని కండీషనింగ్ చేయడంలో ఈ నూనె పని చేస్తుంది. దీంతో జుట్టు ఒత్తుగా, పొడుగ్గా పెరుగుతుంది. గ్రే హెయిర్‌ని దూరం చేయడంలో హెల్ప్ చేస్తుంది.



ఆర్గాన్ ఆయిల్.. ఆర్గాన్ ఆయిల్ ఎక్కువ ధర అయినప్పటికీ జుట్టు పెరుగుదలకి అవసరమైన పోషకాలను కలిగి ఉంటుంది. ఇందులో ఎక్కువగా విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్స్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉన్నాయని ఇవి జుట్టు పెరుగుదలకి సహజ కండీషనర్‌గా పనిచేస్తుంది.



బాదం నూనె.. బాదం నూనె కాస్తా ధర ఎక్కువే అయినప్పటికీ.. కొబ్బరి నూనె కంటే కాస్తా మందంగా ఉంటుంది. జుట్టు పెరుగుదలని పెంచుతుంది. ఈ ఆయిల్‌లో విటమిన్స్ బి, కె, ఇలు ఉన్నాయి. జుట్టు హెల్త్‌ని కాపాడేందుకు ఈ ఆయిల్ చాలా ముఖ్యం. విటమిన్ ఇ ట్యాబ్లెట్స్ వాడేవారికి జుట్టు స్పీడ్‌గా పెరుగుతుంది. అదే విధంగా ఈ ఆయిల్ వాడినప్పటికీ మంచి బెనిఫిట్స్ ఉంటాయి.

ఆవ నూనె.. స్కాల్ప్ హెల్త్ కోసం ఆవాల నూనె బాగా హెల్ప్ చేస్తుంది. దీని వాసన అంతగా బాగోదు. ఇది చలికాలంలో చాలా బెస్ట్ అని చెప్పొచ్చు. వేడిని ప్రేరేపించి సర్క్యులేషన్ పెంచుతుంది. జుట్టుని బలంగా, ఆరోగ్యంగా మార్చగలదు.



ఆలివ్ ఆయిల్.. ఆలివ్ ఆయిల్‌లో విటమిన్ బి1, కాల్షియం, కాపర్, ఫాస్పరస్, ఐరన్, మెగ్నీషియం, జింక్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇది స్కాల్ప్‌ని క్లీన్ చేసి హెయిర్‌ని సాఫ్ట్‌గా చేస్తుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇవి చుండ్రుని తగ్గిస్తాయి. వెంట్రుకల్ని మెరిసేలా చేయడంలో ఈ ఆయిల్ బాగా హెల్ప్ చేస్తుంది.



కొబ్బరినూనె.. మొదట్నుంచీ జుట్టుకి అప్లై చేసే ఆయిల్‌లో కొబ్బరినూనె ముందుంటుంది. కొబ్బరినూనెలో ఫ్యాటీ యాసిడ్ లారిక్ యాసిడ్ ఉంటుంది. ఇది జుట్టుని హెల్దీగా చేస్తుంది. దెబ్బతిన్న జుట్టుని హెల్దీగా చేస్తుంది. ఇది మందంగా ఉండకుండా తేలిగ్గా ఉండి స్కాల్ప్‌లోకి తీసుకెళు_ంది. కాబట్టి, హెల్దీగా చేయడంలో ఈ ఆయిల్ బాగా పనిచేస్తుంది.



మసాజ్ చేయడం ఎలా.. జుట్టుకి ఆయిల్ మసాజ్ చేయడం వల్ల రక్త ప్రసరణ పెరుగుతుంది. జుట్టు పెరుగుదలని పెంచుతుంది. దీని వల్ల చుండ్రు తగ్గుతుంది. ఎలా అప్లై చేయాలంటే.. ముందుగా చిక్కులే కుండా దువ్వండి, తలకి నూనె రాయండి, మసాజ్ చేయడం వల్ల జుట్టు ఆరోగ్యానికి హెల్ప్ చేస్తుంది. తర్వాత జుట్టుకి మొత్తం అప్లై చేయండి. టవల్, షవర్ క్యాప్‌తో కవర్ చేసి 2 గంటలు, రాత్రంతా అలానే వదిలేయాలి. మరుసటి రోజు షాంపూ చేయండి.













# మార్నింగ్ తినకూడని ఫుడ్స్..

మన మార్నింగ్ ఎంత హెల్దీగా స్టార్ట్ అయితే, డే మొత్తం కూడా అంతే హెల్దీగా ఉంటుంది. అందుకోసం ఉదయాన్నే కొన్ని ఫుడ్స్‌ని అవాయిడ్ చేయడం మంచిది.

మనం ఉదయాన్నే హెల్దీ ఫుడ్ తీసుకోవాలి. అప్పుడే పనిచేయడానికి కావాల్సినంత శక్తి, పోషకాలు మనకి లభిస్తాయి. కొంతమంది కొన్ని ఫుడ్స్‌ని హెల్దీగా అనుకుంటారు. వీటిని బిస్కెట్స్, బ్రెడ్స్.. మరికొంతమంది బిస్కెట్స్, బ్రెడ్స్ తింటారు. ఇది కూడా మంచిది కాదు. దీని వల్ల శక్తి తగ్గుతుంది. దీని వల్ల డీహైడ్రేషన్ వస్తుంది. దీని వల్ల బిస్కెట్స్, బ్రెడ్స్ తింటే తలనొప్పి కూడా పెరుగుతుంది. దీని వల్ల ఉదయాన్నే శక్తి తగ్గడంతో పాటు అసిడిటీ సమస్యలొస్తాయి.

పాన్ కేక్.. కొంతమంది ఉదయాన్నే పాన్ కేక్స్ తింటారు. చాలా మంది పాన్ కేక్స్ తయారు చేస్తారు. ఎందుకంటే, అవి త్వరగా చేస్తాం. త్వరగానే జీర్ణమవుతాయి. వీటిని తింటే శక్తి తగ్గుతుంది. వీటిని తినగానే ఇంకా స్వీట్ క్రేవింగ్స్ పెరుగుతాయి. కాబట్టి, వీటిని తినకపోవడమే మంచిది.

జ్యూస్.. కొంతమంది టీ బదులు జ్యూసెస్ తాగుతారు. ఇది కూడా మంచిది పద్ధతి కాదు. జ్యూస్ చేసేటప్పుడు అందులో పీచు తగ్గిపోతుంది. ఇది రక్తంలో చక్కెర పరిమాణాన్ని పెంచుతుంది. మీరు షుగర్ వేయకపోయినా.. దీని వల్ల బాడీలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. షుగర్ పేషెంట్స్‌కి ఇది మంచిది కాదు. కాబట్టి, పండ్లని జ్యూస్ చేయకుండా అలానే తినాలి. ఇది కూడా ఏదైనా సాలిడ్ ఫుడ్ తీసుకున్నాక తినాలి.


టీ.. ఉదయాన్నే టీ తాగితే అంత మంచిది కాదు. మీరు ఉదయాన్నే టీ తాగితే పొట్టలో యాసిడ్స్ పెరుగుతాయి. ఇది బ్లడ్‌లో చక్కెర స్థాయిలను పెంచి గుండెల్లో మంటని, నొప్పి, మలబద్ధకం వంటి సమస్యల్ని తీసుకొస్తుంది. కాబట్టి, ఉదయాన్నే టీ తాగడం అంత మంచిది కాదు. ఏం తినాలంటే.. ఇప్పటివరకూ ఏం తినకూడదో చూశాం. ఇప్పుడు ఏం తినాలంటే ఫైబర్, పోషకాలు ఎక్కువగా ఉండే ఫుడ్స్ తినాలి.

# క్యాబేజి ఇలా తీసుకుంటే బాడీలోని కొలెస్ట్రాల్ కరుగుతుందట..



క్యాబేజీ తింటే ఆరోగ్యానికి చాలా మంచిది. వీటిని తినడం వల్ల బరువు తగ్గడం నుంచి అనేక సమస్యలు దూరమవుతున్నాయి. వీటిలోని విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఈ క్యాబేజీని తింటే బరువు తగ్గుతారని చెబుతున్నారు నిపుణులు.

పోషకాలు.. క్యాబేజీ, కాలీ ఫ్లవర్, బ్రకోలీ వంటి కూరగాయల్లో పోషకాలు ఉన్నాయి. వీటిలో..ప్రోటీన్స్, కాల్షియం, ఐరన్, విటమిన్ సి, విటమిన్ ఎ, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి చాలా మంచిది.



అధిక బరువు..బరువు ఎక్కువగా ఉన్నవారు.. బరువు తగ్గాలంటే డైట్ చేంజ్ చేయడం వర్కౌట్ వంటివి చేయాలి. కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండడం వల్ల బరువు పెరుగుతుంటారు. అయితే, ఇలాంటప్పుడు మనం కొన్ని ఫుడ్స్ తింటే కొలెస్ట్రాల్‌ని కరిగించడం ఈజీ అవుతుంది. అందులో క్యాబేజీ కూడా ఒకటి. చలికాలంలో సాధారణ పనులు చేయడమే చాలా కష్టమైన పని. కానీ, క్యాబేజీ, బ్రకోలీ వంటి తీసుకుంటే బరువు తగ్గుతారు.

ఇమ్యూనిటీ.. మనకి ఎలాంటి హెల్త్ ప్రాబ్లమ్స్ రాకుండా ఉండాలంటే ఇమ్యూనిటీ బలంగా ఉండాలి. క్యాబేజీ, బ్రకోలీ, పాలకూర, కాలీఫ్లవర్ తీసుకుంటే ఇమ్యూనిటీ బలంగా మారుతుంది. దీని వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి.

కొలెస్ట్రాల్ కరగడం.. క్యాబేజీ, బ్రకోలీ, కాలీ ఫ్లవర్‌లో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఈ ఫైబర్ త్వరగా కరిగే ఫైబర్. ఇవి బాడీలోని చెడు కొలెస్ట్రాల్ కరిగించడంలో హెల్ప్ చేస్తుంది. ముఖ్యంగా బెల్లీ ఫ్యాట్‌ని తగ్గిస్తుంది. దీని ద్వారా ట్యాక్సిన్స్ కూడా బయటకు పంపడంలో సాయపడుతుంది.



దృష్టి సమస్యలు దూరం.. కంటి చూపుని దూరం చేయడంలో ఆకుకూరలు కీ రోల్ పోషిస్తాయి. బ్రకోలీ, క్యాబేజీలో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. ఇవి దృష్టి సమస్యల్ని దూరం చేస్తుంది. కంటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది.



ఎలా తీసుకోవాలి.. క్యాబేజీ, బ్రకోలీని రెగ్యులర్‌గా తీసుకుంటే బరువు తగ్గుతారు. వీటిని జ్యూస్, స్మూతీలా తీసుకోవాలి. దీని వల్ల పొట్టలోని కొవ్వు కరుగుతుంది. రుచిగా ఉండాలంటే నిమ్మరసం, పచ్చి పాలకూర, జీలకర్ర పొడిని కూడా కలపొచ్చు.

# మినీ మీల్ డైట్‌తో సులభంగా బరువు తగ్గొచ్చు..!



ఈ రోజుల్లో ఎక్కువమంది ఎదుర్కొనే సమస్య.. అధిక బరువు. ఆరోగ్యం, అందం.. కారణం ఏదైనా గానీ చాలామంది బరువు తగ్గడానికి ఎంతో ప్రయత్నిస్తూ ఉంటారు. అయితే, బరువు తగ్గాలని కఠినమైన డైట్‌లు, రుచి లేని ఆహారం తింటూ ఉంటారు. కొంతమంది ఈ ఆహారం తినలేక.. బరువు తగ్గడం అన్న మాటే వదిలేస్తారు. వెయిట్ లాస్ అంటే.. టేస్టీ ఫుడ్‌ను దూరం పెట్టడం కాదు. మినీ మీల్ అనే కాన్సెప్ట్ మీరు టార్గెట్ రీచ్ అవ్వడానికి సహాయపడుతుంది. మీరు రుచికరంగా తింటూనే.. ఎఫెక్టివ్‌గా బరువు తగ్గుతారు. మినీ మీల్స్‌లో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి, కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇవి వండటం కూడా ఈజీ, మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచుతాయి. మీరు బరువు తగ్గడానికి సహాయపడే..









వెజిటబల్ ఉప్మా..

వెజిటబుల్ ఉప్మా క్యాలరీ-కాన్షియస్ మినీ మీల్, ఇది మీ వెయిట్‌లాస్ జర్నీకి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. దీనిలో కూరగాయలు ఎక్కువగా ఉంటాయి. ఇదీ తీసుకుంటే మన శరీరానికి విటమిన్ ఎ, విటమిన్ సి, బీటా-కెరోటిన్, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా అందుతాయి. వెజిటబల్ ఉప్మా.. మధ్యాహ్నం పూట మీ ఆకలి బాధలకు గుడ్ బై చెప్తుంది. మీరు ఫిట్‌గా ఉండటానికి అవసరమైన అన్ని పోషకాలూ.. దీనిలో ఉంటాయి. ఇది క్యాలరీలను ఈజీగా బర్న్ చేస్తుంది. మీ శరీరం నుంచి కొవ్వును తొలగిస్తుంది. మీ బ్రేక్‌పాస్ట్‌లో ఇది తీసుకుంటే.. రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. ఇది వండటం కూడా సులభమే.

టోస్ట్, ఆమ్లెట్.. వెయిట్ లాస్ డిష్‌లో ఎగ్ లేకుండా ఎలా ఉంటుంది. మీరు బరువు తగ్గాలనుకుంటే.. మీ ఆమ్లెట్‌ను హోల్‌గ్రెయిన్ టోస్ట్‌తో జత చేయండి. అంతేకాదు, ఆమ్లెట్‌లో కూరగాయల ముక్కలు ఎక్కువ ఉండేలా చూసుకోండి. గుడ్డు.. ప్రొటీన్ స్టోర్ హౌస్. ప్రొటీన్ మీ కడుపును నిండుగా ఉంచుతుంది, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అంతేకాదు ఆమ్లెట్‌లోని కూరగాయలు.. శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. మీ మినీ మీల్‌లో టోస్ట్, ఆమ్లెట్ చేర్చుకుంటే.. త్వరగా బరువు తగ్గుతారు.

పెసర మొలకలు.. బరువు తగ్గడానికి.. పెసరలు ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. మీరు బరువు తగ్గాలనుకుంటే.. రోజు ఓ కప్పు మొలకెత్తిన పెసరలు తినండి. పెసర్లలో ప్రొటీన్, ఫైబర్ అధికంగా ఉంటుంది. రోజూ మీ డైట్ పెసర్లు చేర్చుకుంటే.. శరీరంలో కొలెస్ట్రాల్ కరుగుతుంది, రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి. పెసర మొలకల్లో.. మల్టీవిటమిన్లు, ఎంజైమ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. పెసర అట్టు అంటే.. ఇష్టం ఉండని వాళ్లు ఎవరుంటారు చెప్పండి. మీరు టేస్టీ.. టేస్టీ పెసర దోశ తింటూనే, ఈజీగా బరువు తగ్గొచ్చు. ప్రొటీన్లతో నిండి ఉన్న పెసర పప్పును ఆహారంలో చేర్చుకోవడం వల్ల జీర్ణ శక్తి మెరుగుపడుతుంది. ఫైబర్‌తో పాటు పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, ఫోలేట్, విటమిన్ బి6.. వంటి పోషకాలు కూడా పుష్కలంగా లభిస్తాయి.

# ఈ నూనెలతో మసాజ్ చేస్తే.. అందం చెక్కు చెదరదు

ప్రకాశవంతమై చర్మంతో.. ఎలాంటి మచ్చలు లేకుండా మెరిసిపోవాలని ప్రతి అమ్మాయి కోరుకుంటుంది. అందంగా కనిపించడం కోసం.. ఇంట్లో పాటించే చిట్కాలతో పాటు పార్లర్‌లో ఫేషియల్స్, క్లెన్సింగ్, బ్లీచింగ్ వంటి చేయించుకుంటూ ఉంటారు. హెల్తీ ఫుడ్ కూడా తింటూ ఉంటారు. మన సౌందర్యాన్ని పెంపొందించడానికి, చర్మ కాంతిని పెంచడానికి.. కొన్ని సహజ నూనెలు కూడా సహాయపడతాయి. వీటితో ముఖానికి మసాజ్ చేస్తే.. గ్లోయింగ్ స్కిన్ సొంతం చేసుకోవచ్చని నిపుణులు అంటున్నారు.



చందనం నూనె.. చందనం నూనెతో ముఖంపై ఏర్పడిన ముడతలు, గీతలను తొలగించుకోవచ్చు. అలాగే చందనంలో ఉన్న పోషకాలు చర్మాన్ని మృదువుగా మారుస్తాయి. దీన్ని కేవలం చర్మానికే కాకుండా జుట్టుకి కూడా రాసుకోవచ్చు. ఫలితంగా వెంట్రుకలు మృదువుగా మారడంతో పాటు నల్లగా నిగనిగలాడతాయి.

మునగ నూనె.. మునగ నూనెలో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి చర్మం నవయవ్వనంగా, ఆరోగ్యంగా కనిపించేలా చేస్తాయి. అలాగే ఇందులోని విటమిన్ 'సి' కొలాజెన్ ఎక్కువగా ఉత్పత్తయ్యేలా చేసి చర్మం ముడతలు పడకుండా సంరక్షిస్తుంది. దీంతో నవయవ్వనంగా మెరిసిపోవచ్చు. మునగ నూనెలో విటమిన్ సి, ఇ సమృద్ధిగా లభిస్తాయి. ఇవి చర్మంపై ఉండే మచ్చలు పూర్తిగా తొలగిపోయేలా చేస్తాయి. మీరు మొటిమల మచ్చల కారణంగా ఇబ్బంది పడుతుంటే.. రోజూ మునగ నూనెతో ముఖానికి మసాజ్ చేస్తే చాలు.

బాదం నూనె.. స్నానం చేయడానికి ముందు శరీరానికి బాదం నూనె రాసుకొని బాగా మసాజ్ చేసుకోండి. ఇందులోని పోషకాలు చర్మానికి తేమనందిస్తాయి. చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలు ఇబ్బంది పెట్టే వారికి బాదం నూనె మేలు చేస్తుంది. ఇందులోని పోషకాలు యాంటీ ఏజింగ్ కారకాలుగా పనిచేస్తాయి. దీన్ని తరచూ రాసుకోవడం వల్ల ముడతలు కూడా మాయమవుతాయి. దీన్ని చర్మానికి నలుగులా రాసుకుంటే మృతకణాలు తొలగిపోతాయి. చర్మం తాజాగా మారుతుంది.

అవిసె నూనె.. అవిసె నూనె.. చర్మానికి తేమ అందించి తాజాగా మెరిసిపోయేలా చేస్తుంది. తరచూ ఎండలో తిరిగేవారి చర్మం టాన్ పట్టి నిర్జీవంగా కనిపిస్తుంది. వీరు ఉలవపిండిలో కాస్త అవిసెనూనె కలిపి ఒంటికి పట్టించి నలుగు పెట్టండి. రక్త ప్రసరణ బాగా జరుగుతుంది. టాన్ తగ్గి ఒంటి ఛాయ మెరుగుపడుతుంది. మీకు డార్క్ సర్కిల్స్ ఉంటే.. అవిసె నూనె తీసుకుని కళ్ల చుట్టూ అప్లై చేయండి. సమస్య పరిష్కారం అవుతుంది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# థగ్ లైఫ్ ఈవెంట్ వాయిదా..



థగ్ లైఫ్ మూవీ ప్రమోషన్స్‌ను కమల్ హాసన్ భుజానికి ఎత్తుకున్నాడు. కమల్ హాసన్‌తో పాటుగా శింబు కూడా ఎక్కువగా ప్రమోషన్స్ చేస్తున్నాడు. రీసెంట్‌గానే కమల్ హాసన్ తెలుగులోని కొన్ని యూట్యూబ్ చానెళ్లు, మీడియాతో ముచ్చటించాడు. అయితే తాజాగా థగ్ లైఫ్ ఆడియో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్టుగా కమల్ హాసన్ తెలిపాడు.ప్రస్తుతం దేశంలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్టు చెప్పుకొచ్చాడు. మళ్లీ తదుపరి తేదీని ప్రకటిస్తామని అన్నాడు.

కమల్ హాసన్, మణిరత్నం కాంబోలో గతంలో నాయగన్ వంటి క్లాస్ హిట్ వచ్చింది. ఇక ఇన్నేళ్లకు మళ్లీ ఈ ఇద్దరూ కలిసి థగ్ లైఫ్ అంటూ రాబోతోన్నారు. జూన్ 5న ఈ చిత్రాన్ని రిలీజ్ చేయబోతోన్నారు. ఈ మూవీలో త్రిష హీరోయిన్‌గా నటిస్తోంది. శింబు మరో ముఖ్య పాత్రను పోషిస్తున్నాడు. ఇప్పటికే జింగుచా అనే పాటను విడుదల చేసి మ్యూజికల్ ప్రమోషన్స్‌ను స్టార్ట్ చేశాడు. ఇక థగ్ లైఫ్ ప్రమోషన్స్‌లో కమల్ హాసన్ ముందు నుంచీ ఫుల్ జోష్‌తో పాల్గొంటున్నాడు.

కమల్ హాసన్ నిర్మాణంలో థగ్ లైఫ్ రాబోతోంది. ఇక ఈ మూవీ ప్రమోషన్స్ కోసం తెలుగులోని కొన్ని చానెళ్లకు ఇంటర్వ్యూలు కూడా ఇచ్చాడు కమల్ హాసన్. అయితే ప్రస్తుతం దేశంలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల గురించి తెలిసిందే. ఇండియా, పాక్ మధ్య ఎలాంటి భీకర వాతావరణం నెలకొందో చూస్తూనే ఉన్నారు. ఇలాంటి తరుణంలో తన థగ్ లైఫ్ ఆడియో కార్యక్రమం జరపడం సరి కాదని కమల్ హాసన్ భావించాడు.

ప్రస్తుతం మన కోసం మన సైనికులు పోరాడుతున్నారని, అలాంటి తరుణంలో మనం ఇక్కడ ఆడియో ఈవెంట్ అని సంబరాలు చేసుకోవడం కరెక్ట్ కాదని అన్నాడు. 16వ తేదీన జరగాల్సిన ఈ ఈవెంట్‌ను పోస్ట్ పోన్ చేస్తున్నాను. ఇక త్వరలోనే కొత్త డేట్‌ను ప్రకటిస్తాం.. మళ్లీ పరిస్థితులు చక్కబడిన తరువాత ఈ ఈవెంట్‌ను చేసుకుందాం అని కమల్ హాసన్ ట్వీట్ వేశాడు.

## ప్రభాస్, ఎన్టీఆర్ ఫ్యాన్ వార్..



సోషల్ మీడియాలో అభిమానుల మధ్య జరుగుతున్న ఫ్యాన్ వార్స్ శృతి మించుతున్నాయి. హీరోల వ్యక్తిగత జీవితాలను కించపరిచేలా, మత విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెడుతున్నారు.. తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. లేటెస్టుగా ప్రభాస్, ఎన్టీఆర్ అభిమానుల మధ్య జరుగుతున్న సోషల్ మీడియా వార్స్ ఇప్పుడు దేశవ్యాప్తంగా ట్రెండ్ అవుతున్నాయి. 'మహమ్మద్ షరీబ్ రసూల్ ఖాన్' 'ప్రభుదాస్ పాల్' ట్యాగ్స్ తో ఒకరినొకరు విమర్శించుఇకుంటున్నారు. 'ఆపరేషన్ సిందూర్' జరుగుతున్న సమయంలో ఇలాంటి చవకబారు చర్యలు సరికాదని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో పాజిటివిటీ కంటే నెగెటివిటీ ఎక్కువగా కనిపిస్తోంది. ఒకరిపై ఒకరు ట్రోల్స్, విద్వేషాలు రెచ్చగొట్టుకోవడం ఎక్కువైపోయింది. ఒకప్పుడు థియేటర్ల దగ్గర గొడవలు పడి తలలు పగలగొట్టుకునే సినీ అభిమానులు.. ఇప్పుడు ఆన్ లైన్ లో ఘర్షణ పడుతున్నారు. మా హీరో గొప్ప అంటే.. కాదు మా హీరో గ్రేట్ అంటూ ఫ్యాన్ వార్స్ చేసుకుంటున్నారు. అసభ్యకరమైన పదజాలంతో, అభ్యంతరకరమైన పోస్టులతో విమర్శించుకుంటున్నారు. తమ అభిమాన హీరోల వ్యక్తిగత జీవితాలను కూడా రోడ్డున పెడుతున్నారు.

టాలీవుడ్ స్టార్ హీరోలైన ప్రభాస్, మహేష్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్, పవన్ కళ్యాణ్, రామ్ చరణ్ అభిమానుల మధ్య తరచుగా ఫ్యాన్ వార్స్ జరగడం మనం చూస్తుంటాం. డైలీ ఎవరో ఒకరి మీద నెగెటివ్ హ్యాష్ ట్యాగ్స్ క్రియేట్ చేసి సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. లేటెస్టుగా ఎన్టీఆర్ - ప్రభాస్ ఫ్యాన్స్ మధ్య సోషల్ మీడియా వార్ హద్దులు దాటేస్తుంది. రెండు వర్గాలుగా విడిపోయి దారుణమైన కామెంట్స్ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో పర్సనల్ లైఫ్ గురించి, మతాల గురించి కూడా ట్రోల్స్ చేసుకుంటున్నారు.

'ఆపరేషన్ సిందూర్' 'పహల్గాం' టైటిల్స్ కోసం పోటీ పడుతున్న అగ్ర నిర్మాతలు ఇప్పుడు సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా 'మహమ్మద్ షరీబ్ రసూల్ ఖాన్' 'ప్రభుదాస్ పాల్' గురించే పోస్టులు కనిపిస్తున్నాయి. గత రెండు రోజులుగా ఈ ట్యాగ్స్ ట్విట్టర్ లో నేషనల్ వైడ్‌గా ట్రెండ్ అవుతున్నాయి. పేర్లు చూసి పాకిస్తాన్ తీవ్రవాదులకు సంబంధించిన వార్తలు అనుకొని ఓపెన్ చేస్తే.. ఇదంతా మనోళ్ల పనితనం అని అర్థమవుతోంది. మహమ్మద్ షరీబ్ రసూల్ ఖాన్ అంటూ తారక్‌ని ట్రోల్ చేస్తుంటే.. ప్రభుదాస్ పాల్ అని ప్రభాస్‌ను ట్రోల్ చేస్తున్నారు.

## సింగిల్స్‌కు పాజిటివ్ టాక్..





అల్లు అర్జున్ తాజాగా స్పందిస్తూ సింగిల్స్ మూవీ గురించి మాట్లాడాడు. శ్రీ విష్ణు హీరోగా గీతా ఆర్ట్స్ తీసిన ఈ చిత్రానికి పాజిటివ్ టాక్ వచ్చింది. దీంతో బన్నీ సంతోషాన్ని వ్యక్తం చేశాడు. సింగిల్స్ చిత్రయూనిట్‌కు బన్నీ కంగ్రాట్స్ తెలిపాడు. షో రన్నర్, ఎంటర్టైన్మెంట్ ఇచ్చిన శ్రీవిష్ణు, వెన్నెల కిషోర్‌లకు ఆల్ ది బెస్ట్ తెలిపాడు. ఇక అసలే యుద్ధ వాతావరణం ఉండటంతో సినిమా కలెక్షన్లపై ప్రభావం కనిపించేలా ఉంది.

శ్రీ విష్ణు ప్రస్తుతం ఎంటర్టైన్మెంట్‌కి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయాడు. సామజవరగమన నుంచి శ్రీ విష్ణుకి సపరేట్ ఫ్యాన్ బేస్ ఏర్పడింది. ఆ తరువాత ఓం భీం బుష్, శ్వాగ్ వంటి చిత్రాలతో ఆడియెన్స్ ముందుకు వచ్చాడు. అవి కమర్షియల్‌గా అంత సక్సెస్ కాలేదు. ఇక ఇప్పుడు మళ్లీ తనకు కలిసి వచ్చిన ఎంటర్టైన్మెంట్ జానర్‌ను ఎంచుకున్నాడు శ్రీ విష్ణు. చసింగిల్ అనే సినిమాతో మే 9న ఆడియెన్స్ ముందుకు వచ్చాడు. ఆల్రెడీ ప్రమోషన్స్‌లో శ్రీ విష్ణు దూసుకుపోయాడు.

సింగిల్ చిత్రానికి ఇప్పుడు పాజిటివ్, మౌత్ టాక్ వచ్చేసింది. మూవీ ఆద్యంతం వినోదాత్మకంగా ఉందని అంతా అంటున్నారు. మళ్లీ ఎప్పటిలానే శ్రీ విష్ణు అదరగొట్టేశాడు. ఇక ఈ చిత్రానికి బన్నీ ఆల్ ది బెస్ట్ తెలిపాడు. తన కజిన్ విద్యకి బన్నీ ఆల్ ది బెస్ట్ తెలిపాడు. శ్రీ విష్ణుకి ఆల్ ది బెస్ట్.. ఇవానా, కేతికలకు బిగ్ చీర్స్, షో రాకర్ వెన్నెల కిషోర్‌కు ఆల్ ది బెస్ట్ అని బన్నీ ట్వీట్ వేశాడు. అయితే ఈ సింగిల్ మూవీకి ఆల్రెడీ పాజిటివ్ టాక్ వచ్చిన సంగతి తెలిసిందే.

శ్రీ విష్ణు సింగిల్ సినిమాతో మళ్లీ అందరినీ నవ్వించాడు. చాలా రోజులకు మళ్లీ థియేటర్లో హాయిగా అందరూ నవ్వుకుంటున్నారు. సామజ వరగమన రేంజ్‌ను మించేలా ఇందులో ఎంటర్టైన్ చేశాడు. ఫ్యామిలీ, యూత్ ఇలా అన్ని వర్గాల ఆడియెన్స్‌ను మెప్పించేలా ఈ చిత్రం ఉంది. చూస్తుంటే ఈ వీకెండ్‌కి సింగిల్ బాగానే సందడి చేసేలా కనిపిస్తోంది. శ్రీ విష్ణుకి మళ్లీ ఓ మంచి హిట్ పడేట్టుగా కనిపిస్తోంది. ఇవానా, కేతికలు కూడా ఈ హిట్టు మంచి మైలేజ్ దక్కించుకునేలా ఉన్నారు. ఇక ఎప్పటిలానే వెన్నెల కిషోర్ ఉంటే సినిమా బ్లాక్ బస్టర్ హిట్టే అని అంతా ఫిక్స్ అవుతున్నారు. గీతా ఆర్ట్స్ బ్యానర్ నుంచి సినిమా వస్తే గురి తప్పదని మరోసారి నిరూపించారు.

## హీరోకి యాక్సిడెంట్ జరిగితే సినిమాకి పాపులారిటీ

శ్రీవిష్ణు హీరోగా నటించిన తాజా చిత్రం 'చసింగిల్'. అల్లు అరవింద్ సమర్పణలో విద్యా కొప్పినీడి నిర్మించిన ఈ సినిమాలో కేతిక శర్మ, ఇవానా హీరోయిన్లుగా నటించారు. వెన్నెల కిషోర్ కీలక పాత్రలో కనిపించారు. కార్తీక్ రాజు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ కామెడీ ఎంటర్టైనర్ మే 9న థియేటర్లలో విడుదలైంది. ఈ సినిమాకు ఆడియన్స్ నుంచి పాజిటివ్ టాక్ వస్తోంది. అయితే ఈ సినిమాలోని ఓ సన్నివేశం చిత్రీకరిస్తున్న జరిగిన విషయాన్ని శ్రీ విష్ణు వెల్లడించగా.. దీనిపై అల్లు అరవింద్ ఫన్నీ కామెంట్స్ చేశారు.

టాలీవుడ్ లో కామెడీ సినిమాలతో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న హీరో శ్రీవిష్ణు. అందుకే అతన్ని సినీ అభిమానులు 'కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్' అని పిలుచుకుంటున్నారు. గతేడాది 'స్వాగ్' చిత్రంతో మిశ్రమ స్పందన అందుకున్న శ్రీవిష్ణు.. ఇప్పుడు తనకు కలిసొచ్చిన జోనర్ లో "చసింగిల్" అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. శుక్రవారం (మే 9) థియేటర్లలో రిలీజైన ఈ చిత్రానికి పాజిటివ్ టాక్ వచ్చింది. రివ్యూలు కూడా బాగున్నాయి. ఇక ఈ సినిమాలో ఆయన ఓ సన్నివేశంలో బ్రేక్స్ లేని బైక్ తో స్టంట్ చేసినట్లుగా తెలుస్తోంది.

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో 'చసింగిల్' మూవీ తెరకెక్కింది. రిలీజ్ డేట్ అనౌన్స్ చేసినప్పటి నుంచీ చిత్ర యూనిట్ చాలా అగ్రెసివ్ గా ప్రమోషన్స్ చేసారు. టీజర్, ట్రైలర్ కూడా జనాల దృష్టిని ఆకర్షించాయి. విడుదలకు ముందు రోజు సింగిల్ ఫన్ బ్లాక్ అంటూ ఓ స్పెషల్ వీడియోని సోషల్ మీడియాలో షేర్ చేసారు. టీం అంతా కలిసి సందడి చేసిన ఈ ఈవెంట్ ఎంతో సరదాగా సాగింది. ఈ సందర్భంగా హీరో హీరోయిన్లు, దర్శక నిర్మాతలు సినిమాకి సంబంధించిన పలు ఇంట్రెస్టింగ్ విషయాలను పంచుకున్నారు.

'సింగిల్' మూవీలో ఓ సీన్ షూటింగ్ చేస్తున్నప్పుడు తనకు బ్రేకులు లేని బైక్ ఇచ్చారని శ్రీ విష్ణు వెల్లడించారు. "బ్రేకులు లేని బైకులు మనం చూశాం. బ్రేక్స్ పడటం పడకపోవడం తర్వాత సంగతి.. అసలు దానికి బ్రేక్ రాడ్ కూడా లేదు. షూటింగ్ అప్పుడు నన్ను అలాంటి బైక్ మీద వెళ్ళమన్నారు. బ్రేక్స్ లేవని చెబితే.. ఉన్నాయని చెప్పి మరీ పంపించారు" అని శ్రీవిష్ణు చెప్పారు. దాని గురించి నిర్మాత విద్యాని యాంకర్ సుమ ప్రశ్నించగా.. "బ్రేకులు ఉన్నాయో లేదో తెలియడానికి బైకులు ట్రైల్ చేసి ఇవ్వరు కదా" అని నవ్వుతూ అన్నారు.

అల్లు అరవింద్ మైక్ అందుకొని "లాస్ట్ షాట్ లో హీరోకి ఏదైనా యాక్సిడెంట్ అయితే సినిమాకి పాపులారిటీ వస్తుందని విద్యా అలా ప్లాన్ చేసిందేమో అని భయం" అని సరదాగా అన్నారు. 'సింగిల్' విడుదల నేపథ్యంలో ఈ వీడియో క్లిప్పింగ్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. కానీ సినిమా శ్రీవిష్ణు చెప్పిన బైక్ సీన్ లేదని పలువురు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.



## దుల్లగొట్టేసిన నర్సీపట్నం కుర్రోడు

నటిగా స్టార్ హీరోయిన్ అనిపించుకున్న సమంత నిర్మాతగా మారింది. 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్'లో ఆమె నటిస్తూ నిర్మించిన తొలి చిత్రం 'శుభం' నేడు (మే 09) థియేటర్స్‌లో విడుదలై పాజిటివ్ టాక్‌ని రాబట్టింది. ఆడాళ్లకి సీరియల్‌కి ఉన్న బంధం ఫెవికాల్ బంధం లాంటింది. ఒక్కసారి అతుక్కుందంటే ఎంత లాగినా సా..గుతుంది తప్పితే అస్సలు వదలదు. సీరియల్స్ పిచ్చి కూడా పీక్స్‌లోనే ఉంటుంది. ఏళ్లకి ఏళ్లు సా.. గదీస్తూ అసలు ఎప్పుడు 'శుభం' కార్డ్ పడుతుంతో తెలియని సీరియల్ కథాంశంతో వచ్చి చిత్రం 'శుభం'. సినిమాపై ఉన్న నమ్మకంతో రెండు మూడు రోజులు ముందుగానే ప్రీమియర్ షోలను ప్రదర్శించగా ఇండస్ట్రీ వర్గాల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. అలాగే శుక్రవారం నాడు విడుదలైన ఈ చిత్రానికి ఫస్ట్ షో నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. శుభం మూవీ రివ్యూ కోసం ఇక్కడ క్లిక్ చేయండి. ?? 'శుభం' మూవీ రివ్యూ.. సమంతకి శుభమ్‌తో పాటు లాభమ్ కాగా ఈ సినిమాలో 'ఆల్ఫా మేల్'గా కీలకపాత్రలో నటించిన గవిరెడ్డి శ్రీనివాసరావు కామెడీ టైమింగ్‌తో అదరగొట్టేశాడు. క్రాక్, వీరసింహారెడ్డి తదితర చిత్రాలకు రచయితగా, కో రైటర్‌గా పనిచేసి..

అనుభించు రాజా, సీతమ్మ అందాలు రామయ్య చిత్రాలు వంటి సినిమాలను డైరెక్ట్ చేసిన నర్సీపట్నం కుర్రాడు గవిరెడ్డి శ్రీనివాసరావు శుభం సినిమాలో ఆల్ఫా పురుషుడిగా ఫుల్ లెంగ్త్ రోల్ చేశారు.



## తప్పకుండా సినిమాలు తీస్తా.. బ్లాక్ బస్టర్స్ ఇస్తా




బండ్ల గణేష్ సినిమాలు తీసి చాలా కాలం అవుతోంది. చాలా గ్యాప్ తరువాత సరిలేరు నీకెవ్వరు అనే సినిమాలో నటించాడు. మూవీ విడుదలైన తరువాత తన పాత్రకు వచ్చిన విమర్శలకు బండ్లన్న బాధపడ్డాడు. అలాంటి పాత్రలు ఇంకో సారి చేయను అని బహిరంగంగానే చెప్పేశాడు బండ్ల గణేష్. ఇక నటించడం కన్నా.. నిర్మించడం బెటర్ అని అప్పుడే బండ్ల గణేష్ చెప్పాడు. రాజకీయాలకు ఇక దూరం అని బండ్ల గణేష్ ప్రకటించాడు. కానీ మళ్లీ రాజకీయాలతోనే బిజీగా ఉంటున్నాడు. గబ్బర్ సింగ్ రీ రిలీజ్ టైంలోనూ ఇకపై సినిమాలే తీస్తానని అన్నాడు. కానీ ఇంత వరకు ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. చేస్తే స్టార్ హీరోలతో భారీ బడ్జెట్ చిత్రాలే తీస్తా అని అప్పట్లో అన్నాడు. కానీ మళ్లీ మనసు మార్చుకుని.. మంచి కాన్సెప్ట్ ఉంటే ఎవరితో అయినా సినిమాలు చేస్తానని అన్నాడు. మాటలు మాత్రం చాలానే వస్తున్నాయి.. కానీ చేతలు మాత్రం అడుగు కూడా ముందుకు పడటం లేదనిపిస్తోంది. గబ్బర్ సింగ్ రీ రిలీజ్ టైంలో హంగామా చేసిన బండ్ల గణేష్ మళ్లీ ఇంత వరకు సినిమాల అప్డేట్ ఇవ్వలేదు. అసలు బండ్లన్న కథలు వింటున్నాడా? హీరోల్ని అప్రోచ్ అవుతున్నాడా? అన్నది తెలియడం లేదు. తాజాగా ఓ నెటిజన్ వేసిన ట్వీట్‌కు మాత్రం బండ్ల గణేష్ రిప్లై ఇచ్చాడు. ఒకప్పుడు నిర్మాతగా దూసుకుపోయిన బండ్లన్న ఇప్పుడు ఎక్కడ ఉన్నాడు? ఎందుకు సినిమాలు తీయడం లేదు అని అడిగాడు. దీనికి సమాధానంగా బండ్ల గణేష్ స్పందించాడు. తిరుమల కొండ మీద నుంచి చెప్తున్నా.. తప్పకుండా సినిమాలు తీస్తా.. బ్లాక్ బస్టర్స్ ఇస్తా అని అంటున్నాడు. మరి ఈ మాట మీద అయినా బండ్లన్న నిలబడతాడా? లేదా? అన్నది చూడాలి. బండ్ల గణేష్ మాత్రం సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గానే ఉంటాడు. ఎవరికైనా ఏదైనా సాయం కావాలంటే చేస్తాడు. ఇక పవన్ కళ్యాణ్ గురించి బండ్లన్న ఎప్పుడూ ఆలోచిస్తూనే ఉంటాడు. ఆ మధ్య పవన్ కళ్యాణ్ హెల్త్ బాగా లేదని తెలియడంతో ట్విట్టర్ వేదికగా స్పందించాడు బండ్లన్న. త్వరగా కోలుకోవాలని ఆ దేవుడ్ని ప్రార్థిస్తున్నాను అంటూ ట్వీట్ వేశాడు.


## 62 ఏళ్ల క్రితం మరుపురాని రోజు..

రాఘవేంద్రరావు చిత్ర సీమలోకి అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. రాఘవేంద్రరావు తండ్రి ప్రకాశరావు దర్శకుడే అయినా కూడా.. కమలాకర కామేశ్వరరావు వద్ద అసిస్టెంట్‌గా కొన్ని రోజులు పని చేశారు. కమలాకర కామేశ్వరరావు దగ్గర అసిస్టెంట్‌గా కొన్ని రోజులు పని చేశారట. ఆ టైంలోనే ఆయన తీసిన పాండవ వనవాసం సినిమాకి మొదటి సారిగా క్లాప్ కొట్టారట.

దర్శకేంద్రులు కె. రాఘవేంద్రరావుకి ఎన్టీ రామారావు అంటే ఎంత ఇష్టమో అందరికీ తెలిసిందే. దర్శకుడిగా రాఘవేంద్రరావు మారక ముందు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశాడు. ఇక రాఘవేంద్రరావు తండ్రి కోవెలమూడి ప్రకాశరావు అప్పటికే మంచి దర్శకుడిగా తెలుగు చిత్ర సీమలో రాణిస్తున్నారు. తండ్రి పెద్ద దర్శకుడు అయినా రాఘవేంద్రరావు మాత్రం తన తండ్రి వద్ద అసిస్టెంట్‌గా పని చేయలేదు. కమలాకర కామేశ్వరరావు దగ్గర కొన్నాళ్ళు సహాయకుడిగా పనిచేశాడు. ఆ టైంలోనే ఎన్టీ రామారావుతో ఆయన పాండవ వనవాసం సినిమా తీస్తున్నారు.

సరిగ్గా 62 ఏళ్ళ క్రితం ఇదే రోజున అంటే.. 1963 మే 9న కె. రాఘవేంద్రరావు సహాయ దర్శకునిగా 'పాండవ వనవాసం' చిత్రానికి మహా నటుడు ఎన్టీఆర్‌పై తొలి క్లాప్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'నేను ఫస్ట్ క్లాప్ కొట్టిన రోజు.. అది 1963 వ సంవత్సరం.. మద్రాసు కోడంబాకంలో విజయవాహిని స్టూడియోలో ఉదయం సుమారు 7 గంటల 27 నిమిషాలు.. గడియారం చూస్తూ.. రెడీ క్లాప్ అని అన్నారు దర్శకులు పౌరాణిక బ్రహ్మ- గురువుగారు శ్రీ కమలాకర కామేశ్వరరావు.. సినీ కళామతల్లి నాతో క్లాప్ మీద ఓనమాలు దిద్దించింది.





ఇంతకీ మొట్టమొదటి క్లాప్ ఎవరిమీద తెలుసా.? సాక్షాత్ భగవత్ స్వరూపుడు- విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రాముడు పాండవ వనవాసంలో భీమసేనుని పాత్ర.. "మనోజవం మారుతి తుల్య వేగం" అంటూ ఆంజనేయుడ్ని చూసి పాడుతుంటే నేను అలా కళ్లు పెద్దవి చేసుకుని ఆయన హావభావాలు చూసినప్పుడు ఆహా ఎంత అదృష్టవంతుడ్ని అనుకున్నాను. భీమసేనుడిది వెయ్యి ఏనుగుల బలం.. ఆంజనేయుడు బలం తనకే తెలియదు.. ఇద్దరూ వాయుపుత్రులు ఆ ఇద్దరూ- ఒకరు భీమసేనుడు రామారావు గారు, మరొకరు మా నిర్మాత ఆంజనేయులు గారు వీళ్ళిద్దరి ఆశీస్సులతో మొదలైంది నా సినిమా ప్రయాణం.. ఒక్కసారి వెనక తిరిగి చూసుకుంటే.. ఆరోజు కొట్టిన క్లాప్ ఇన్ని కోట్లమందితో క్లాప్స్ కొట్టిస్తుందని ఊహకందని విషయం' అని నాటి రోజుల్ని గుర్తు చేసుకున్నారు. రాఘవేంద్రరావు ప్రస్తుతం జగదేక వీరుడు అతిలోక సుందరి రీ రిలీజ్‌తో బిజీగా ఉన్నారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,